మరిన్ని కథనాల
కోసం
యూట్యూబ్‌లో
ప్రసారమవుతున్న
మీ
SREECHAKRA
NewsTVని
వీక్షించవచ్చు.
ప్లీజ్, సబ్‌స్క్రైబ్, లైక్.

https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 10 | సంచిక 122 | కర్నూలు | గురువారం 29 మే 2025

పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

విలేకరులు కావలెను
శ్రీచక్ర
ఆంధ్రప్రదేశ్-తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాల్లోని
అన్ని జిల్లాలు, తాలుకా, మండలాల్లో శ్రీ చక్ర తెలుగు దినపత్రికలో
SREECHAKRA NewsTV ల్లో వార్తల సేకరణకు విలేకరులు కావలెను.
జర్నలిస్టుగా రాణించాలనుకునేవారికి అవకాశం..
ఆసక్తి గల వారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.
మీ..
డాక్టర్ హరినాథరెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్
9848334101
8333000509

# పార్టీలో నిజమైన కార్యకర్తలే సుప్రీం



**కార్యకర్తలే అధినేతలుగా మహానాడు**
**కోవర్టు రాజకీయాలు సహించేది లేదు**
**వైఎస్ వివేకా హత్యలో నన్నే మోసం చేయాలని చూశారు**
**మహానాడు రెండోరోజు ప్రసంగంలో చంద్రబాబు**

కడప,మే28(శ్రీచక్ర) : కార్యకర్తలే నా హై కమాండ్.. వారే సుప్రీం అని టీడీపీ అధినేత, ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు అన్నారు. పార్టీలో వారికే పెద్దపీట అన్నారు. టీడీపీ మహానాడులో రెండో రోజు ఆయన మాట్లాడుతూ.. మళ్లీ జన్మ ఉంటే తెలుగు గడ్డపై పుడతా అన్నారు.. కార్యకర్త నా హై కామాండ్.. కార్యకర్తే నా సుప్రీం అని స్పష్టం చేశారు.. తొలిసారిగా 65 మంది యువతకు సీట్లు ఇచ్చాం... ఎమ్మెల్యేలు, ఎంపీలు గెలిచారని గుర్తుచేశారు.. లోకేష్ 6 శాసనాలు ప్రవేశ పెట్టారు.. ఆయనకు ఉన్న నాలెడ్జితో మంచి ఆలోచనలు చేస్తున్నారు.. టీడీపీ కొత్తతరహా పరిపాలనకు శ్రీకారం చుట్టింది.. ఎప్పటికప్పుడు ప్రజాభిప్రాయం తీసుకుంటున్నాం అన్నారు.. కార్యకర్తలే అధినేతలుగా మహానాడు నిర్వహిస్తున్నాం.. కొన్ని నియోజకవర్గాల్లో ఓడినా మెజార్టీ వచ్చిందని వెల్లడించారు.. ఇక, గుండె పోటుతో వివేకానంద రెడ్డి మృతి చెందారు... ఆ నాడు నేనుకూడా నమ్మాను.. గొడ్డలితో నరకడం వల్ల మెదడు కూడా బయటకు వచ్చినా దాచారు అంటూ వైఎస్ వివేకా హత్య కేసుపై చంద్రబాబు సంచలన వ్యాఖ్యలు చేశారు.. ఆ రోజు సాయంత్రానికి అనేక మలుపులు తిప్పింది ఎవరో మీకు తెలుసు... మరుసటి రోజు నారాసుర రక్త చరిత్ర అని రాశారని ఫైర్ అయ్యారు. వివేకా హత్య కేసు విషయంలో నాలాంటి నాయకుణ్నే మోసం చేయగలిగారు. గుండెపోటుతో వివేకా చనిపోయారని ప్రచారం చేశారు.. అందరిలా నేనూ నమ్మాను. సాయంత్రానికి గొడ్డలిపోటు- విషయం బయటకి వచ్చింది. నాపై నెపం వేసేందుకు దుష్ప్రచారాలు చేశారని చంద్రబాబు మండిపడ్డారు.అయితే, మన దగ్గర ఉండే కొందరు కోవర్టు రాజకీయాలు చేస్తున్నారు.. తప్పులు చేసే ఎవరిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.. నేరస్తులు ఖబడ్దార్.. నా వద్ద మీ ఆగడాలు సాగవు.. కోవర్టులతో రాజకీయాలు చేస్తే ఉరుకోను అని వార్నింగ్ ఇచ్చారు.. కోవర్టుల పట్ల జాగ్రత్తగా ఉండాలని పార్టీ నేతలకు సూచించారు సీఎం చంద్రబాబు.. పార్టీలోకి వలస పక్షులు వస్తాయ్.. పోతాయ్.. నిజమైన కార్యకర్త శాశ్వతంగా ఉంటాడని తెదేపా చంద్రబాబు అన్నారు. నేరస్థులు చేసే కనికట్టు- మాయపై అందరూ అప్రమత్తంగా ఉండాలి. కోవర్టులను పార్టీలోకి పంపాలనుకుంటే మీ ఆటలు సాగవు. సోషల్ మీడియాలో ఆడబిడ్డలపై దుష్ప్రచారాలు చేస్తే సహించం. ఆడబిడ్డలపై అసభ్యంగా ప్రవర్తించే వారికి అదే చివరి రోజు అవుతుందని చంద్రబాబు అన్నారు.

# రాజకీయ,సినీ రంగాల్లో రాణించిన ఏకైక నేత



**ఎన్టీఆర్‌కు నివాళితో రెండోరోజు మహానాడు ప్రారంభం**
**వేదికపై ఎన్టీఆర్ విగ్రహానికి చంద్రబాబు పుష్పాంజలి**



కడప,మే28(శ్రీచక్ర ): దివంగత ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్‌కు నివాళితో టీడీపీ మహానాడు రెండవ రోజు ప్రారంభమైంది. స్వర్గీయ ఎన్టీఆర్ జయంతి సందర్భంగా మహానాడు వేదికపై ఎన్టీఆర్ విగ్రహానికి ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, ముఖ్య నేతలు నివాళులర్పించారు. అనంతరం సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. మహానాడు తొలిరోజు కీలక అంశా లపై చర్చించుకున్నా మన్నారు. పార్టీ బలోపేతం, ప్రజలకు మేలు చేసేలా చర్చలు జరిగాయన్నారు. తెలుగుజాతి ఆరాధించే మహానేత ఎన్టీఆర్ అని కొనియాడారు. ఎన్టీఆర్ జయంతి అంటే తెలుగుజాతికి పండగ రోజు అని అన్నారు. ఒకే వ్యక్తి రెండు రంగాల్లో రారాజుగా రాణించడం చరిత్రలో చూడలేదన్నారు. ఎన్టీఆర్ అంటే పేదవాడికి భరోసా.. రైతులకు నేస్తం అని వెల్లడించారు. ఎన్టీఆర్ రూపొందించిన పసుపు జెండా శాశ్వతంగా ఉంటుందని స్పష్టం చేశారు. 2024 ప్రజల తీర్పుతో విధ్వంసం నుంచి అభివృద్ధి వైపు వెళ్తున్నామని అన్నారు. పేదరికం లేని సమాజం కోసం కృషి చేస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఇదిలావుంటే నందమూరి తారక రామారావు 102వ జయంతి సందర్భంగా ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఘన నివాళి అర్పించారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా పోస్టు చేశారు. 'యుగపురుషుడు, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, తెలుగు వారి ఆరాధ్య దైవం, తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు, సంక్షేమానికి కొత్త బాట చూపిన సంఘ సంస్కర్త, 'అన్న' నందమూరి తారక రామారావు 102వ జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పిస్తున్నాను. పేద ప్రజలకు కూడు, గూడు, గుడ్డ అనే మూడు అవసరాలను తీర్చడమే తన జీవితాశయంగా భావించిన ధీరోదాత్తుడు అన్న ఎన్టీఆర్. 'సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు' అనే నినాదంతో ప్రజాస్వామ్యానికి కొత్త అర్థం చెప్పిన దార్శనికుడు ఆయన. అన్నగా ఆడబిడ్డలకు ఆస్తి హక్కు ఇచ్చినా, మండల వ్యవస్థతో పాలనారంగాన్ని ప్రజల వద్దకు తీసుకెళ్లినా, పక్కా ఇళ్ల నిర్మాణంతో పేదలకు అండగా నిలిచినా, కిలో రెండు రూపాయలకే బియ్యాన్ని అందించి పేదల ఆకలి తీర్చినా ... ఏది చేసినా ఆయన మనసులో ఉన్నది ఒక్కటే... 'నా తెలుగు జాతి సగౌరవంగా తలెత్తుకు నిలబడాలి'

# సత్తా అంటే జగన్‌ను తిట్టడం కాదు

**సత్తా అంటే కడపలో మహానాడు పెట్టడం కాదు**
**సత్తా అంటే సూపర్ సిక్స్ హామీల అమలు**
**ఎవరి ఇంటికైనా వెళ్లి హామీల గురించి అడగ గలరా**
**మహానాడుపై జగన్ సూటి ప్రశ్న**

అమరావతి,మే28(శ్రీచక్ర) : కడప వేదికగా టీడీపీ మహానాడు జరుగుతోన్న వేళ.. ఆ పసుపు పండుగపై వైసీపీ అధినేత, ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్ సంచలన వ్యాఖ్యలు చేశారు.. మహానాడు పెద్ద డ్రామాగా అభివర్ణించిన ఆయన.. దమ్మంటే కడపలో మహానాడు పెట్టడంకాదు...రాష్ట్రంలో ఏ ఇంటికైనా వెళ్లి తాము ఈ పనిచేశామని టీడీపీ వాళ్లు ధైర్యంగా చెప్పుకోగలరా..అని ప్రశ్నించారు. టీడీపీ వాళ్లు ఇచ్చిన మేనిఫెస్టోలు, బాండ్లు, కరపత్రాలు ఇప్పటికీ ప్రతి ఇంట్లో ఉన్నాయి.. సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ హామీలు ఏమయ్యాయని ప్రజలు నిలదీస్తారని పేర్కొన్నారు. చంద్రబాబు మహానాడులో ఫోజులు ఇస్తున్నాడు.. టీడీపీ తెలుగు డ్రామా పార్టీ అంటూ కొత్త నిర్వచనం చెప్పారు.. సత్తా అంటే కడపలో మహానాడు పెట్టడం కాదు.. ఇచ్చిన హామీలు నెరవేర్చడం నిజమైన సత్తా అవుతుంది.. కడపలో మహానాడు పెట్టి.. జగన్‌ను తిట్టడం సత్తా ఎలా అవుతుందని నిలదీశారు. రాష్ట్రం ఎలాంటి పరిస్థితుల్లో ఉందో అందరూ చూస్తున్నారు.. రాజకీయాల్లో విలువలు, విశ్వసనీయత ఉండాలి. చంద్రబాబు రాజకీయాలను భ్రష్టు పట్టిస్తున్నారని ఫైర్ అయ్యారు జగన్.. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్ని-కై-న ప్రజాప్రతినిధులను ప్రలోభ పెట్టి, బెదిరించి, భయపెట్టి చంద్రబాబు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు.. చంద్రబాబుది దౌర్భాగ్యపు పాలని అని విమర్శించారు.. కోవిడ్ లాంటి మహమ్మారి వచ్చి ఆదాయాలు తగ్గి, ఖర్చులు పెరిగి, తీవ్ర సంక్షోభం ఉన్నా.. ఏరోజు కూడా వాటిని సాకులుగా చూపించలేదు.. ప్రజలకు చేయాల్సిన మేలు చేయకుండా పక్కనపెట్టలేదు.. ఎన్ని సమస్యలున్నా ప్రజలకు సంతోషంగా మేలు చేశాం.. ఎన్నికల వేళ ఇచ్చిన ప్రతి హామీని కూడా నెరవేర్చాం.. సీఎం కార్యాలయం నుంచి ప్రతి కార్యాలయంలోనూ కూడా మేనిఫెస్టో పెట్టాం.. ప్రతి ఒక్కరూ ప్రతిరోజూ దాన్ని అమలు చేసేట్టు-గా చేశాం.. 99శాతం హామీలను అమలు చేశాం.. అంత గొప్పగా ప్రజలకు మేలు చేశాం.. అందుకనే అప్పటి స్థానిక సంస్థల ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేశామని వైఎస్ జగన్ స్పష్టం చేశారు.

# మద్యం తాగి ఆలయ విధులకు హాజరైన ఉద్యోగి..?

**అయినా చర్యలు శూన్యం.ఇలాంటి ఉద్యోగులకు తమ వంతు సహకారం అందిస్తున్న అధికారులు..?**



కాకినాడ జిల్లా, అన్నవరం మే 28 (శ్రీచక్ర) : ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం దేవస్థానమును ఇటీవల కాలంలో దేవస్థానం సిబ్బంది అప్రతిష్ట పాలు చేస్తున్నారు. దేవస్థానానికి చెడ్డ పేరు తీసుకువచ్చే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలనిసాక్షాత్తు జిల్లా కలెక్టర్ ఆదేశాలిచ్చినా సరే అధికారులు పట్టించుకోకపోవడం చాలా దారుణమని భక్తుల ఆవేదన..కొన్ని రోజుల క్రితం దేవస్థానం రవాణా విభాగంలో విధులు నిర్వహించే ఒక ఉద్యోగి మద్యం తాగి విధులు నిర్వహిస్తుండగా అనుమానం వచ్చిన ఒక అధికారి బ్రీత్ఎనాలిజర్ నిర్వహించి ఆ ఉద్యోగికి ( స్వీట్ వార్ణింగ్ ) ఇచ్చి పంపించివేయడం జరిగింది. ఇదే అదనుగా దేవస్థానం సిబ్బంది మద్యం తాగి విధులు నిర్వహించేందుకు కార్యాలయాలకు వస్తున్నారు. " ఈఓ, చైర్మన్ లతో పాటు సీనియర్ అధికారులు "లు కూడా ఇటువంటి విషయాల్లో చూసి చూడనట్టు వ్యవరిస్తుండటంతో మద్యం తాగే సిబ్బందికి ఒక వరంగా మారింది. బుధవారం నాడు కొండ దిగువన తొలిపావంచాల వద్ద గల సన్నిధి విభాగంలో ప్రసాదం టికెట్ విక్రయించేకౌంటర్ నందు మద్యం సేవించి విధులకు హాజరైన ఉద్యోగి "ఈశ్వర సాయి పృథ్వి తేజ" ను ప్రసాదం కొనుగోలు చేసేందుకు వచ్చిన మాజీ సైనికుడు కళ్యాణ్ చక్రి నిలదీశారు. కౌంటర్ కి వెళ్ళి టికెట్ తీసుకొనే సమయంలో సరైన చిల్లర ఇవ్వలేదని అడుగుతుండగా తాగిన మైకంలో ఇష్టం వచ్చినట్టు పృథ్వి మాట్లాడటంతో పక్కనే ఉన్న సెక్యూరిటీ గార్డుని పిలిపించి విషయాన్నీ చెప్పడంతో సన్నిధి విభాగ సూపరింటెండెంట్ యనమల. అప్పారావుకు ఫిర్యాదు చేశారు.. అయితే ఫిర్యాదు అందుకున్న సూపరింటెండెంట్ మద్యం సేవించిన వ్యక్తికి బ్రీత్ ఎనలైజర్ ద్వారా పరీక్షించి చర్యలకు ఆదేశించకుండా... విషయం బయటకు రాకూడదనే ఉద్దేశంతో ఉన్నతధికారులకు సమాచారం ఇవ్వకుండా మద్యం తాగిన ఉద్యోగిని అక్కడ నుండి పంపించేశారు. ఆ విషయాన్నీ కప్పిపుచ్చే ప్రయత్నం చేశారు. ఈ విషయం పై భక్తులు మండిపడ్డారు..ఈ విషయాన్ని ఈవో ఈర్ల. సుబ్బారావు , చైర్మన్ రోహిత్ కుమార్ లు పరిశీలించి మద్యం సేవించిన వ్యక్తి పై మాత్రమే కాకుండా ఇలా మద్యం తాగి విధులకు హాజరయ్యే వారికి ( కొమ్ముకాస్తున్న ) సహకరించిన వారిపై కూడా చర్యలు తీసుకోవాలని భక్తులు , గ్రామస్తులు కోరుతున్నారు.

# జిల్లాలో లిక్కర్ అమ్మకాలు పారదర్శకంగా జరగాలి

**లిక్కర్ కొనుగోలు, అమ్మకాల లావాదేవీలు ఆన్లైన్ ద్వారా నిర్వహించాలి:..**
**జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి.**







భీమవరం మే 28 శ్రీ చక్రబుధవారం జిల్లా కలెక్టరేట్లోని జాయింట్ కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారులు, లిక్కర్ షాప్ యజమానులతో మద్యం సరఫరా, అమ్మకాలు తదితర అంశాలపై జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి సమీక్షించారు. ఈ సందర్భంగా లిక్కర్ షాపుల యజమానులతో మాట్లాడుతూ లిక్కర్ అమ్మకాలు ఏ విధంగా ఉన్నాయి, మీ ఇండెంట్ ప్రకారం సకాలంలో షాపులకు సరుకు అందుతుందా, ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అరా తీశారు. మా ఇండెంట్ ప్రకారం అదే రోజు కోరిన బ్రాండ్లు షాపులకు సరఫరా చేస్తున్నారని, మాకు ఎటువంటి ఇబ్బందులు లేవని తెలియజేశారు. ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, మద్యం దుకాణాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, అమ్మకాలు పారదర్శకంగా ఉండాలని, ప్రతి బాటిల్ స్కాన్ చేసి అమ్మే విధంగా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. ప్రతిరోజు షాపులో ఉన్న సరుకు, జరిగిన అమ్మకాలు, స్టాక్ నిల్వ తదితర వివరాలు ఆన్లైన్లో పొందుపరచాలని ఆయన లిక్కర్ షాప్ యజమానులకు సూచించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ లిక్కర్ అమ్మకం ద్వారా వచ్చే ఆదాయ వివరాలను ఎక్సైజ్ సూపరింటెండెంట్ను అడిగి తెలుసుకున్నారు. అమ్మకాలు తగ్గిన చోట గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ప్రతి లిక్కర్ షాపుకు ఎంత సరుకు సరఫరా చేస్తున్నది, అమ్మకాలు ఏ విధంగా జరుగుతున్నాయి అమ్మకాలు తగ్గితే గల కారణాలతో కూడిన నివేదికను తనకు తనకు సమర్పించాలని ఎక్సైజ్ సూపరింటెండెంటును ఆదేశించారు. ఈ సమావేశంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి డాక్టర్ ఆర్.ఎస్ కుమరేశ్వరన్, డిపో మేనేజర్ ఎల్ రంగారెడ్డి, వివిధ మండలాలకు చెందిన లిక్కర్ షాప్ యజమానులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## వ్యవసాయాన్ని పరిశ్రమగా గుర్తించాలి !

వ్యవసాయ రంగంలో కీలక మార్పులు వస్తున్నాయి. రైతులు కూడా ప్రపంచవ్యాప్తంగా వస్తున్న మార్పుల ను గమనిస్తున్నారు. కొత్త తరహా సేద్యానికి అలవాటు పడుతున్నారు. కేవలం వరిపైనే ఆధారపడకుండా కూరగాయలు, పళ్లతోటల పెంపకం,పాడిపశువుల పెంపకంపైనా శ్రద్ధ పెడుతున్నారు. ఈ క్రమంలో రైతులకు మరింత ఆసరా దక్కాలి. బ్యాంకులు కొర్రీలు లేకుండా రుణాలు ఇవ్వాలి. పంటలకు అనుగుణంగా ప్రభుత్వ విధానాలు మారాలి. వారికి వ్యవసాయశాఖ పరంగా అన్ని సూచనలు, సలహాలు అందాలి. అన్నింటికిమించి బీమా సౌకర్యం అందించాలి. ఇలా చిన్నిచిన్న సాయాలుచేస్తే రైతాంగం మరింతగా కష్టపడి దేశ పురోభివృద్ధిలో భాగస్వామ్యం కాగలదు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ధాన్యం దిగుబడులు భారీగా పెరిగాయి. ఈ రెండు రాష్ట్రాల్లో ముందునుంచి పంటల దిగుబడి పెరుగుతూ వస్తోంది. రైతులు చెమటోడ్చి పంటలు పండిస్తున్నా ఆర్థికంగా మాత్రం ఎదగడం లేదు. పంటలు బాగా పండాయనడానికి ధాన్యం రాశులే దీనికి నిదర్శనం. ధాన్యం కొనుగోళ్ల కోసం రైతులు ఎదురు చూస్తున్న దృశ్యాలు చూస్తుంటే ఎంతగా ధాన్యం దిగుబడి అయ్యిందో గమనించాలి. ఓ వైపు జోరుగా కొనుగోళ్లు జరుగుతున్నా మరోవైపు తమ ధాన్యం కొనడం లేదని రైతులు ఆందోళనలకు దిగితున్నారు. ఉచిత విద్యుత్‌కు తోడుగా, అందుబాటులో నీరు ఉండడంతో జిల్లాల్లో ధాన్యం దిగుబడులు పెరిగాయి. తెలంగాణ కూడా ఇప్పుడు వ్యవసాయికంగా బాగా పురోగమించిందనే చెప్పాలి. మరోవైపు ధాన్యం దిగుబడిలో ఇప్పటికే అగ్రస్థానం లో నిలిచిందని సిఎం రేవంత్ అన్నారు. కాళేశ్వరం నీళ్లు లేకున్నా పంటల దిగుబడి పెరిగిందని మంత్రులు అంటున్నారు. వరిదిగుబడి, ధాన్యం సేకరణలో తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిం దని భారత ఆహార సంస్థ గతంలో చేసిన ప్రకటన తెలంగాణ వ్యవసాయరంగం పురోగమిస్తోందనడానికి సంకేతం. వ్యవసాయ రంగంలో విప్లవం సాధించిన ఘనత ఎలా ఉన్నా, ధాన్యాగారంగా మారడానికి అన్నదాతల కష్టాలను అభినందించాల్సిందే. దేశంలో ఏ రాష్ట్రం కూడా తెలంగాణ మాదిరిగా ధాన్యాన్ని కొనుగోలు చేయలేదు. గ్రామాల్లోనే కేంద్రాలను ఏర్పాటుచేసి ధాన్యాన్ని కొనడం సరికొత్త అధ్యాయాన్ని లిఖించింది. ఈ దశలో వ్యవసాయంలో మరో విప్లవాత్మక మార్పునకు తెలంగాణ సర్కారు దృఢ నిశ్చయంతో ఉన్నది. కృష్ణా, గోదావరి, మూసీ నదీ జలాలు పుష్కలంగా లభిస్తున్న తరుణంలో పంట మార్పిడి దిశగా నియంత్రిత సాగు విధానాన్ని అమలు చేయాలని భావిస్తున్నది. గిరాకీ ఉన్న పంటల్నే పండించడం, డిమాండ్ ఉన్నప్పుడే పంటను మార్కెట్‌కు తేవడం.. నియంత్రిత వ్యవసాయం లక్ష్యం. వ్యవసాయానికి పెట్టుబడి సాయం మొదలు విత్తనాల్లో సబ్సిడీ, ఎరువుల్లో రాయితీ సమకూర్చుతున్న ప్రభుత్వం... రైతులు మూస విధానం వీడి మంచి ఆదాయం పొందేలా మేధోమథనం జరిపింది. ఈ మేరకు జిల్లా నేలలకు అనువైన పంటలు వేసి లాభాలు గడించేలా ప్రణాళిక రూపొందిం చింది. ఒకే రకమైన పంటలసాగుతో ధరలు తగ్గి రైతులు నష్ట పోతున్న నేపథ్యంలో డిమాండ్ ఉన్న పంటలకు రైతులు కూడా మొగ్గుచూపు తున్నారు. ఇక అవసరమున్న పంటలను పండించాలన్న లక్ష్యంతో వ్యవసాయ రంగం బహుముఖంగా అభివృద్ధి చెందనుంది. కరోనా కాలం కష్ట సమయంలో ధాన్యాగారంగా,యావద్దేశానికే అన్నపూర్ణగా తెలంగాణ అవతరించింది. ఈ విజయం వ్యవసాయరంగ పురోభివృద్ధిలో సాధించిన మైలురాయిగా చూడాలి. అయితే ఉభయ రాష్ట్రాల్లో కరువులు, వలసలతో కొండంత కష్టాలతో కుమిలి పోయిన అన్నదాతల జీవితాలు మాత్రం గట్టెక్కడం లేదు. రైతుభరోసా పెట్టుబడి సాయంతో పాటు 24 గంటల పాటు నాణ్యమైన కరెంటు సరఫరా అవుతున్నా అనేక కష్టాలను ఈదాల్సి వస్తోంది. అన్నింటికి మించి పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు దక్కక పోవడం, సకాలంలో కొనుగోళ్లు చేయకపోవడం వంటి సమస్యలు పరిష్కారం కావడం లేదు. యాసంగి దిగుబడిలో మునుపెన్నడూ ఎరుగని రీతిలో వరి దిగుబడి సాధించి రైతులు రికార్డు సృష్టించారు. ఆ తరువాత పండించిన ధాన్యాన్ని పూర్తిగా ప్రభుత్వమే కొనడంతో అన్నదాతలకు భరోసా దక్కింది. తెలంగాణ ప్రభుత్వం రైతుల నుంచి కొనుగోలు చేసిన యాసంగి ధాన్యం విలువ పదివేల కోట్ల రూపాయల పై మాటే అని తెలుస్తోంది. యాసంగిలో పండిన వరిధాన్యం సేకరణలో జాతీయస్థాయిలో తెలంగాణది కీలక భాగస్వామ్యమని ఎఫ్‌సిఐ పేర్కొన్నది. ఈసారి అత్యధికంగా 64 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఇప్పటివరకు 90 శాతం ధాన్యం సేకరణ పూర్తయిందని ఈ సందర్భంగా అధికారులు, కలెక్టర్లను అభినందించారు. రుతుపవనాలు ముందుగా రావడంతో మిగతా ధాన్యం సేకరించడం ఇబ్బందిగా మారింది.. ధాన్యం కొనుగోలు చేసి ఇప్పటి వరకు రైతులకు రూ. 12184 కోట్లు చెల్లించినట్లు ప్రకటించారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా ధాన్యం సేకరించిన 48 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు వేస్తున్నామని తెలిపారు. కొన్నిచోట్ల రాజకీయ ప్రేరేపిత సంఘటనలు జరుగుతున్నాయి.. అనారోగ్యంతో రైతు చనిపోతే ధాన్యం కొనుగోలు వల్లనే అని దుష్ప్రచారం చేస్తున్నారని సిఎం రేవంత్ అన్నారు..

## పోలవరం ఆర్ అండ్ ఆర్ నిర్వాసితుల తో అధికారుల ముఖా ముఖి కార్యక్రమంలో పాల్గొన్న (పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు. )




జీలుగుమిల్లి మే 28 (శ్రీ చక్ర)ఏలూరు జిల్లా పోలవరం ఆర్ అండ్ ఆర్ నిర్వాసితులతో జిల్లా డీఆర్డీఏ పీడీ విజయరాజు బుధవారం ముఖా ముఖి కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పాల్గొన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం లో సర్వస్వం కోల్పోయినా నిర్వాసితుల పట్ల ఎన్డీయే ప్రభుత్వం చిత్త శుద్ధిగా వ్యవహరిస్తోందన్నారు, ఇచ్చిన హామీల మేరకు ప్రతి నిర్వాసితులకు ఆ హామిలు అమలు పరిచేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే స్పష్టం చేసారు. రాబోయే రోజుల్లో వరదలు వచ్చే నేపథ్యం నిర్వాసితులను అప్రమత్తం చేసే విధంగా ప్రతి ఒక్కరికి ఉపాధి కలిగే విధం గా అలాగే ప్రతి కుటుంబం ఆర్థిక అభివృద్ధి కై అటు ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సమాలోచన చేస్తున్నారని, నిర్వాసిత ప్రజల్లో ఉన్నత చదువులు చదువుకున్నవారికి ప్రతేకం గా ,ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించేందుకు,అలాగే రైతులకు వ్యవసాయానికి సంబంధించి ప్రత్యేక రుణాల కోసం అధికారులతో ససంబంధిత మంత్రులతో చర్చిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. అలాగే నిరుద్యోగ యువత కోసం ప్రతిర్క వ్యాపారాలు వారికి ఉపాది కల్పించే దిశగా బ్యాంకర్లతో మాట్లాడి రుణసదుపాయాలు కల్పించే దిశగా చర్యలు చేపడుతున్నట్లు,ఈ అవకాశాలను ప్రతి ఒక్క నిర్వాసిత ప్రజలు సద్వినియోగపరచు కోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి రాముల నాయక్,ఆర్డీవో ఎం.వి రమణ, వ్యవసాయ శాఖ ఏ.డి బుజ్జి బాబు తదితరులు పాల్గొన్నారు.

## భీమవరంలో మానసిక వైద్యశాలలను సందర్శించిన న్యాయమూర్తి కె.రత్న ప్రసాద్




భీమవరం మే 28 శ్రీ చక్రరాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కె.రత్న ప్రసాద్ బుధవారం స్థానికంగా ఉన్న వర్మ హాస్పిటల్స్, శాంతి, ప్రశాంతి మానసిక వైద్యశాలలను సందర్శించి రోగుల మానసిక స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. రోగులకు న్యాయపరమైన సూచనలు, సలహాలు అవసరమైతే స్థానికంగా ఉన్న మండల న్యాయ సేవా సంస్థను సంప్రదించి ఉచిత న్యాయ సహాయాన్ని పొందవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో వర్మ హాస్పిటల్స్ మానసిక వైద్యురాలు శ్రీదేవి, శాంతి మానసిక వైద్యులు జి.వి. రమణరావు, ప్రశాంతి మానసిక వైద్యులు మాదిరెడ్డి వెంకటరమణ న్యాయమూర్తికి సహకరించారు.

## పోలీసు ప్రధాన కార్యాలయంలో ఘనంగా నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు...




భీమవరం మే 28 శ్రీ చక్ర.దివంగత ముఖ్యమంత్రి, నటసార్వభౌమ నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) 102వ జయంతి వేడుకలను బుధవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా ఎస్పీశ్రీ అద్నాన్ నయీం అస్మి ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి పుష్పాలంకరణ చేసి, గౌరవ వందనం సమర్పించి, ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జిల్లా అదనపు ఎస్పీ వి.భీమారావు , ఇతర అధికారులు కార్యాలయ సిబ్బంది రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి తమ నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి మాట్లాడుతూ........, తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. “నందమూరి తారక రామారావు కేవలం ఒక గొప్ప నటుడిగానే కాకుండా, పేద ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేసిన నాయకుడిగా మనందరికీ ఆదర్శప్రాయులు. ఆయన ప్రవేశపెట్టిన పథకాలు నేటికీ స్ఫూర్తినిస్తున్నాయి,” అని అన్నారు. ఎన్టీఆర్ సినీ ప్రస్థానం, రాజకీయ జీవితం, పేదల సంక్షేమం కోసం ఆయన చేసిన పోరాటాలను ఎస్పీ గుర్తు చేసుకున్నారు. దేశానికి, రాష్ట్రానికి ఆయన అందించిన సేవలను స్మరించుకుంటూ, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) వి. భీమారావు , జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వి.పుల్లారావు , డి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ దేశంశెట్టి వెంకటేశ్వరరావు , ఆర్మ్డ్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ (అడ్మిన్) డి.సురేష్ , ఆర్మ్డ్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ కె.వెంకట్రావు , పోలిసు అసోసియేషన్ ప్రెసిడెంట్ సి.హెచ్.మోజేష్ ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## లింగ నిర్ధారణ పరీక్షలు జరిపితే ఆయా స్కాన్ సెంటర్ లు పై కఠిన చర్యలు.- నరసాపురం ఆర్డీవో దాసిరాజు




నరసాపురం మే 28 శ్రీ చక్ర. నర్సాపురం ఆర్డీవో దాసి రాజు అధ్యక్షతన సబ్ డిస్ట్రిక్ట్ లెవెల్ మల్టీ మెంబర్ అథారిటీ కమిటీ సమావేశం బుధవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో జరిగింది.ఈ సమవేశం లో పీసీపీండట్ యాక్ట్ 1994 ప్రకారం లింగ నిర్ధారణ పరీక్షలు జరిపితే ఆయా స్కాన్ సెంటర్ లు పై కఠిన చర్యలు తీసుకుంటాము అని ఆర్డీవో దాసి రాజు తెలిపారు. స్కానింగ్ సెంటర్ లు లింగ నిర్ధారణ పరీక్షలు చేయుచున్నారు అని ఫిర్యాదులు వస్తే కేసు లు ఫైల్ చేస్తాము అని హెచ్చరించారులింగ నిర్ధారణ పరీక్షలు కు పాల్పడిన వైద్యులుకు చట్టప్రకారం మొదటి తప్పు కు 3 సం లు జైలుశిక్ష మరియు 50,000 రూ. జరిమాన తో పాటు భారత వైద్య మండలి నందు వైద్యుల ధృవీకరణ పత్రం 5 సం లు వరకు తొలగించబడుతుంది అని తెలిపారు.ఇలా ఒకసారి కాకుండా తదుపరి లింగ నిర్ధారణ పరీక్షలు పాల్పడితే 5 సం లు జైలుశిక్ష, 100,000 రూ. లు జరిమాన భారత్ వైద్య మండలి నందు శాశ్వతం గా వైద్య ధృవీకరణ పత్రం తొలగిస్తామని హెచ్చరించారు తణుకు న్యూ రిజిస్ట్రేషన్, మోడీఫికేషన్ స్కాన్ సెంటర్ లు ఆమోదం తెలిపారుఈ కార్యక్రమం లో కన్వీనర్ డాక్టర్ వి ప్రసాద్ డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ నరసాపురం, సభ్యులు సబ్ ఇన్స్పెక్టర్ జయలక్ష్మి లీగల్ ఎక్సపెర్ట్ చల్లా దానయ్య, చిన్నపిల్లలు వైద్యులు డా జె గణేష్ వైద్య నిపుణులు హాస్పిటల్ నరసాపురం,రోటరీ క్లబ్ అధ్యక్షులు సత్యవతి కె బి కె ఎస్ రమేష్ రెడ్డి సి హెచ్ ఓ హెల్త్ ఎడ్యుకేటర్ ఎం నాగమణి, వై విజయ్ భాస్కర్ హెల్త్ అసిస్టెంట్ పాల్గొన్నారు

## ఉప్పుమిల్లిలో మహిళలకు ఉచిత కుట్టుమిషన్లు పంపిణీ.




కాజులూరు, మే 28( శ్రీచక్ర)కాజులూరు మండల పరిధిలో గల పలు గ్రామాల్లో ఉపాధి లేక ఆర్థికంగా వెనుకబడి సతమతమవుతున్న మహిళలకు ఆనంద్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా కుట్టు మిషన్ల పంపిణీ జరిగింది.ఈమేరకు ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళలకు శిక్షణ ఇచ్చి వారికి కాజులూరు మండలం ఉప్పుమిల్లి గ్రామంలో పలువురు మహిళలకు కుట్టు మిషన్లను ఉచితంగా అందజేశారు.ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ కొమ్ము ఆనంద్ కుమార్ మాట్లాడుతూ ఆర్థిక పరిస్థితుల్లో మెరుగు కానరాగ కనీస అవసరాలు తీర్చుకోలేని పరిస్థితుల్లో కొనసాగుతున్న బలహీన వర్గాల మహిళలకు ఆర్థికంగా బలపడడానికి ఉచితంగా కుట్టు మిషన్లదచవరా శిక్షణ ఇచ్చి తమవంతు సహకారంతో ఉచితంగా మిషన్లు పంపిణీ చేస్తున్నామన్నారు.అంతే కాకుండా ఈ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా విద్యార్థులకు విద్య పరికరాలను పంపిణీ చేస్తూ విద్యార్థులను సైతం ప్రోత్సహిస్తున్నట్లు తెలియజేశారు .పలు గ్రామాల్లో సకాలంలో సరైన త్రాగునీరు లేని చోట్ల ఇబ్బంది పడుతున్న వారికి ఉచితంగా భోర్ వెల్ వేసి త్రాగునీటిని అందిస్తున్నామని , అంతేకాకుండా వృద్ధాప్యంలో ఎటువంటి ఆసరాలేని వృద్ధులకు ఆర్థికంగాను సామాజికంగానూ అండగా ఉంటూ వారిని ప్రోత్సహిస్తున్న మని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు పెద్దలు మహిళ లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం



కాజులూరు, మే 28(శ్రీచక్ర)ఈనెల 30 వి తేది శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గం"ల వరకు 33/11 కే వీ కాజులూరు సబ్ స్టేషన్ లో గల 11 కే వీ ఫీడర్స్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఉదయ భాస్కర్ ఈ మేరకు ఆయన బుధవారం ఒక ప్రకటన ద్వారా విషయాన్ని తెలిపారు . కాజులూరు సబ్ స్టేషన్ లో గ్రామాలైన,కాజులూరు , ,ఐతపూడి ,తిప్పరాజుపాలెం ఒంటితాడి ,పల్లిపాలెం, శీల,గ్రామాలు ,ఇండస్ట్రీలు ,ఆక్వా ఏరియాలకు ట్రీ ట్రిమ్మింగ్ భాగంగా సప్లై నిలిపివేస్తారని కాబట్టి విద్యుత్ వినియోగదారులు సహకరిచాలని ఏఇ తెలియజేసినారు.

## విద్యుత్ సంస్కరణలతో ప్రజలకు మేలు

### దేశంలో సంస్కరణలు ప్రవేశ పెట్టిన ఘనత బాబుదే

### మహానాడులో విద్యుత్ సంస్కరణలపై గొట్టిపాటి తీర్మానం

కడప,మే28(ఆర్ఎన్ఎ): దేశంలో మొట్టమొదటి సారిగా విద్యుత్ సంస్కరణలు అమలు చేసింది సీఎం చంద్రబాబు అని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ అన్నారు. విద్యుత్ రంగంలో విప్లవాత్మక మార్పులపై మహానాడులో మంత్రి గొట్టిపాటి తీర్మానం ప్రవేశ పెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 1998లో విద్యుత్ రంగ సంస్కరణలను ప్రవేశ పెట్టిన మొదటి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ యే.. ఏపీను మిగులు విద్యుత్ రాష్ట్రంగా తీర్చిదిద్దిన నేత కూడా చంద్రబాబేనని పేర్కొన్నారు. జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత విద్యుత్ వ్యవస్థను సర్వనాశనం చేశాడని ఆరోపించారు. తెలుగుదేశం అధికారంలో ఉన్నప్పుడు ఒక్కసారి కూడా విద్యుత్ చార్జీలు పెంచలేదు.. కానీ, వైసీపీ హాయాంలో తొమ్మిది సార్లు విద్యుత్ చార్జీలు పెంచారని అన్నారు. అయితే, పారిశ్రామికవేత్తలను రాష్ట్రం నుంచి తరిమికొట్టిన చరిత్ర హీనుడు జగన్ మోహన్ రెడ్డి అని మంత్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శించాడు. తన అనుయాయులను దోచిపెట్టి విద్యుత్ రంగంపై రూ.1.29 లక్ష కోట్లు- భారం మోపిన వ్యక్తి జగన్ మోహన్ రెడ్డి.. 17 మంది సీఎంలు రూ. 20 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి రాష్ట్రంగా మార్చితే.. అందులో 15 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి ఘనత చంద్రబాబుదే అన్నారు. ప్రధాన మంత్రి కార్యక్రమంలో పెట్టుబడిదారులకు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చి ఆకట్టుకున్న ఒకే నాయకుడు చంద్రబాబు.. 72 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా మా ప్రభుత్వం పని చేస్తుంది.. రైతులకు పగటి పూటే నాణ్యమైన ఉచిత విద్యుత్ ను మా ప్రభుత్వం అందిస్తుందని చెప్పుకొచ్చారు గొట్టిపాటి రవికుమార్ వెల్లడించారు.

శ్రీచక్ర
SREECHAKRA TELUGU DAILY
గురువారం 29 మే 2025

# విప్లవాత్మక నిర్ణయాలతో సంక్షేమ పాలనకు శ్రీకారం చుట్టిన మహనీయుడు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

కర్నూలు, మే 28 (శ్రీచక్ర): విప్లవాత్మక నిర్ణయాలతో సంక్షేమ పాలనకు శ్రీకారం చుట్టిన మహనీయుడు ఎన్టీఆర్ అని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో విశ్వవిఖ్యాత నటసార్వభౌమ తెలుగుజాతి వైభవాన్ని ప్రపంచానికి చాటిన సుప్రసిద్ధ నటులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వర్యులు స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు జయంతి మహోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 1923 సంవత్సరం మే 28 వ తేదీన నిమ్మకూరు గ్రామంలో ఆయన జన్మించడం జరిగిందన్నారు.. గుడివాడ ఆర్డీఓ గా తాను పని చేసిన సమయంలో నిమ్మకూరు గ్రామాన్ని సందర్శించడం జరిగిందన్నారు.. నిమ్మకూరులో సాధారణ కుటుంబంలో జన్మించిన ఎన్టీఆర్ సినీ రంగంలో మహానటుడిగా ఎదిగారన్నారు.. విద్యార్థి దశలో, రాజకీయ రంగంలో ఎన్టీఆర్ గారి జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమన్నారు.. ప్రతిభ ఉంటే అవకాశాలు వస్తాయని చెప్పేందుకు ఎన్టీఆర్ గారి జీవితం మంచి ఉదాహరణ అన్నారు.. రాజకీయ ప్రవేశం చేసిన తొమ్మిది నెలల్లోనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారన్నారు..అనేక సంస్కరణలతో సంక్షేమ పాలన అందించారన్నారు..రెండు రూపాయలకే కిలో బియ్యం ఇస్తూ దేశంలోనే విప్లవాత్మక నిర్ణయం తీసుకున్నారన్నారు.. క్రమ శిక్షణ, పట్టుదల తో ఆయన జీవితంలో అనేక విజయాలు సాధించారన్నారు. రాజకీయ జీవితంలో విజయం సాధించి దాదాపు 7 సంవత్సరాల పాటు ముఖ్యమంత్రిగా పని చేశారన్నారు. 72 సంవత్సరాల జీవిత కాలంలో ప్రభుత్వం నుండి పద్మశ్రీ ,ఫిలింఫేర్ అవార్డులు చాలా తీసుకున్నారన్నారు. సినిమా రంగంలో ఆయన చేసిన సినిమాలు, నటించిన పాత్రల ద్వారా జీవితంలో ఎన్నో పాఠాలు నేర్పించాయన్నారు. పౌరాణిక, జానపద, సాంఘిక చిత్రాలు ఒక సందేశాన్ని ఇస్తాయన్నారు.. సర్దార్




పాపారాయుడు, బొబ్బిలి పులి లాంటి సినిమాలు దేశభక్తి ని రగిలిస్తాయన్నారు. శ్రీరాముడు, శ్రీకృష్ణుడు లాంటి పాత్రల్లో ఆయనను చూసినప్పుడు దేవుడంటే ఇలాగే ఉంటాడని అనిపిస్తుందన్నారు. దర్శకత్వం, నిర్మాతగా చేస్తూ, నటుడిగా మూడు, ఐదు పాత్రలు చేయగలుగుతున్నారంటే ఆయనలో ఉన్న ప్రతిభ, వృత్తి పట్ల ఉన్న మక్కువను తెలుసుకోవచ్చునని కలెక్టర్ ఎన్టీఆర్ గురించి కొనియాడారు. జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతిని ప్రభుత్వం రాష్ట్ర పండుగగా ప్రకటించడం జరిగిందన్నారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు సామాన్య కుటుంబంలో జన్మించి అంచెల అంచెలుగా ఎదిగిన వ్యక్తి అన్నారు. తెలుగు ప్రజల హృదయాలలో ఎన్టీఆర్ స్థిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. నగరపాలక సంస్థ కమిషనర్ రవీంద్రబాబు మాట్లాడుతూ పేద ప్రజల కోసం 2 రూపాయలకే కిలో బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని జాయింట్ కలెక్టర్ ప్రశంసించారు. కళాకారుడు మద్దయ్య ఎన్టీఆర్ సినిమాల్లో ని పాటలను పాడి అందరినీ ఉల్లాస పరిచారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. అంతకముందు కలెక్టరేట్ కార్యాలయం ముందు ఉన్న స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి విగ్రహానికి కలెక్టర్ పూలమాలవేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో డిఆర్ఓ సి.వెంకటనారాయణమ్మ, మున్సిపల్ కమిషనర్ రవీంద్రబా బు, సెట్కూర్ సీఈవో వేణుగో పాల్, జిల్లా టూరిజం అధికారి విజయ, జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్, జిల్లా అధికారు లు, నగర కార్పొరేటర్ పరమేష్, పొదుపు గ్రూపుల మహిళలు, స్వచ్ఛంద సంస్థల పాల్గొన్నారు.

## తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీక ఎన్టీఆర్ - హెల్త్ వర్శిటీ వీసీ డా.చంద్రశేఖర్



కర్నూలుస్పోర్ట్స్,మే 28 (శ్రీచక్ర) : ప్రపంచ వ్యాప్తంగా తెలుగువారి ఔన్నత్యా న్ని శిఖరాగ్రానికి చేర్చడంలో దివంగత నందమూరి తారక రామారావు పోషించిన పాత్ర అమోఘమని డా. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డా.చంద్రశేఖర్ కొనియాడారు. స్వర్గీయ ఎన్టీ.రామారావు 102 వ జయంతి సందర్భంగా విజయవాడలోని యూనివర్సిటీ ఆవరణలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు జాతి కోసం ఎన్టీఆర్ చేసిన సేవలను ఎన్ని తరాలు గడిచినా మరిచిపోలేమని ఆయన అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో విద్యారంగ అభివృద్ధికి ఎన్టీఆర్ పునాది వేశారని ఆయన అన్నారు. ఎన్టీఆర్ మానస పుత్రికగా డా. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వైద్య విద్యలో అగ్రగామిగా నిలిచిందని డా. చంద్రశేఖర్ అన్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదర్శప్రాయుడు ఎన్టీఆర్

### నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు



కర్నూలు, మే 28(శ్రీచక్ర): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి క్రీ.శే. నందమూరి తారక రామారావు నేటి తరానికి ఆదర్శప్రాయుడని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు అన్నారు. బుధవారం ఎన్టీఆర్ జయంతి పురస్కరించుకుని నగరపాలక కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం గూడు, కూడు, గుడ్డ అందించిన మహోన్నత వ్యక్తి అని పేర్కొన్నారు. పేదలకు 2 రూపాయలకే బియ్యం, తాలుకా వ్యవస్థ నుండి మండల వ్యవస్థ రూపకల్పన, మహిళలకు సమాన ఆస్తి వాటా హక్కు వంటి గొప్ప సంస్కరణలకు నాంది పలికారని కొనియాడారు. చిన్న గ్రామంలో జన్మించి, దేశంలో ఎంతో ప్రఖ్యాతి పొందారని, చరిత్రలో నిలిచిపోయేలా అనేక సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకున్నారన్నారు. శ్రీశైలం ప్రాజెక్టు నీరంతా మద్రాసు వెళ్ళకుండా స్థానిక ఆంధ్ర ప్రాంతానికి తాగునీటి అందించేందుకు కృషి చేసిన మహనీయులు ఎన్టీఆర్ అని పేర్కొన్నారు. రాజకీయ, సినిమా రంగాల్లో తన నైపుణ్యాన్ని ప్రదర్శించారని, క్రమంతప్పకుండా సమయపాలన పాటించేవారని, నేటి సమాజం ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలని కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, అకౌంట్స్ ఆఫీసర్ చుండి ప్రసాద్, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, సూపరింటెండెంట్లు రామక్రిష్ణ, స్వర్ణలత, మంజూర్ బాష, సుబ్బన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు నమోదు కార్యక్రమం నిరంతర ప్రక్రియ:జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా

కర్నూలు , మే 28 (శ్రీచక్ర): ఓటరు నమోదు కార్యక్రమం నిరంతర ప్రక్రియ అని, అర్హులైన వారు ఓటర్ గా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి పోలింగ్ స్టేషన్ కు బిఎల్ఓ ప్రభుత్వం తరపున ఉంటారని మరియు రాజకీయ పార్టీల తరపున బిఎల్ఎ ద్వారా అర్హులైన వారితో దరఖాస్తు చేయించి ఓటర్ గా నమోదు ను చేయించాలని తెలిపారు. ఆన్ లైన్ ద్వారా ఎప్పుడైనా ఓటర్ నమోదు చేయించుకోవచ్చని ప్రతినిధులకు తెలియజేశారు. ఆన్ లైన్ ఓటర్ నమోదు కు సంబంధిత ఓటర్ ఫోన్ నెంబర్ కు వన్ టైం పాస్వర్డ్ వస్తుందని, దాని ద్వారా ఓటర్ నమోదు జరుగుతుందని తెలియజేశారు. బి ఎల్ ఓ ల ద్వారా 15 రోజులకు ఒకసారి పోలింగ్ స్టేషన్ పరిధిలో ఓటరు నమోదు ప్రత్యేక కార్యక్రమం కూడా చేపడతామని కలెక్టర్ తెలిపారు. ఈ ఆర్ ఓ లు ప్రతి కాలేజీకి వెళ్లి 18 సంవత్సరాలు నిండిన యువత నుండి అప్లికేషన్లు తీసుకొని వారిని ఓటర్లుగా నమోదు చేసే ప్రక్రియ చేపడతామని తెలిపారు. ఒక కుటుంబంలోని ఓటర్ లు అందరూ ఒకే పోలింగ్ స్టేషన్ పరిధిలో ఉండేలాగా చర్యలు తీసుకుంటామని



తెలియజేశారు. ఒకవేళ ఆ విధంగా లేనిచో సంబంధిత ఫార్మ్ ద్వారా వారిని ఒకే పోలింగ్ స్టేషన్లో చేర్చే చర్యలు తీసుకుంటామని తెలిపారు. హిజ్రాల కు ఓటు హక్కును కల్పించామని, మిగిలిన వారి చిరునామాలు అన్నీ సేకరించుకొని ప్రత్యేక డ్రైవ్ ద్వారా ఓటు హక్కు కల్పించడానికి కృషి చేస్తామని కలెక్టర్ తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరు నమోదు కార్యక్రమం లో పాల్గొని ఓటరుగా నమోదు చేసుకునే విషయాన్ని ప్రభుత్వం ప్రచారం చేస్తుందని, అలాగే రాజకీయ పార్టీలు కూడా ప్రచారం చేయాలని రాజకీయ పార్టీ ప్రతినిధులను కోరారు. సమావేశంలో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ తరపున మాలిక్ బాషా, భారతీయ జనతా పార్టీ తరపున సాయి ప్రదీప్, బహుజన్ సమాజ్వాది పార్టీ తరపున అరుణ్ కుమార్, జనసేన పార్టీ తరపున మంజునాథ్, కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా తరపున రామకృష్ణ పాల్గొన్నారు.

## ఆర్డిటి సంస్థకు సహకరించండి



మంత్రాలయం , మే 28, (శ్రీచక్ర) : ఆర్డిటి సంస్థకు సహాయకారాలు అందించాలని ఆర్డిటి సమస్త ఏడి సరస్వతి మంత్రాలయం ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి ని కోరారు. బుధవారం మండల పరిధిలోని రాంపురం గ్రామంలో ఎమ్మెల్యే స్వగృహంలో కోసిగి మండల ఎటియల్ క్రిష్ణయ్య తో కలిసి ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి , కర్నూలు జిల్లా వైకాపా ఉపాధ్యక్షులు వై. ప్రదీప్ రెడ్డి లను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,ఆర్డిటి సంస్థ ద్వారా అందించే సేవా కార్యక్రమాలకు తమ వంతుగా సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని,ఆర్డిటి సంస్థ ద్వారా తమ ప్రాంత అభివృద్ధికి అందిస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్డిటి సంస్థ సిబ్బంది,ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## రైతులు పండించిన పొగాకు ను తక్షణమే కొనుగోలు చేయాలి

### పొగాకు కంపెనీ లను ఆదేశించిన జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య




కర్నూలు.మే 28 (శ్రీచక్ర): జిల్లాలో రైతులు పండించిన పొగాకు ను తక్షణమే కొనుగోలు చేయాలని జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య పొగాకు కంపెనీ లను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో పొగాకు కొనుగోలు కంపెనీల ప్రతినిధులు, జిల్లా వ్యవసాయాధికారి,వ్యవసాయ శాఖ అధికారులతో జాయింట్ కలెక్టర్ సమావేశం నిర్వహించారు..ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రైతులు పండించిన పొగాకును తక్షణమే కొనుగోలు చేయాలని పొగాకు కంపెనీ ప్రతినిధులను ఆదేశించారు, రైతు పండించిన పొగాకు వర్షాల కారణంగా తడిస్తే పొగాకు క్వాలిటీ తగ్గుతుందని కావున తక్షణమే పొగాకు కొనుగోలు చేసి రైతులకు సహకరించాలని జాయింట్ కలెక్టర్ పొగాకు కంపెనీల ప్రతినిధులకు తెలియజేశారు, ూఅంఖ (సిరి పొగాకు) కు సంబంధించి కొనుగోలు కేంద్రాన్ని ఎక్కువ పంట పండించిన ప్రాంతాల్లో ఏర్పాటు చేసి పొగాకు కొనుగోలు చేయాలని ఉఖఎ అనీఎజూజీనిఎ ని ఆదేశించారు. బీడి పొగాకు , నాటురకం పొగాకు ను కూడా పూర్తిగా కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని ఎఅ, ఉఖఎ, ఞూ, ంశ్రీశ్రీతిజీనిఇవ, ఖుఖ ఒబిట,కంపెనీ ప్రతినిధులను ఆదేశించారు. ఈ విషయం పై పొగాకు కంపెనీ ప్రతినిధులు రైతుల వద్ద నుండి పొగాకును కొనుగోలు చేసిన తక్షణమే రైతు నుండి పొగాకును కంపెనీలకు తరలించుకోవాలని కంపెనీ ప్రతినిధులకు జాయింట్ కలెక్టర్ తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వరలక్ష్మి,సహాయ వ్యవసాయ సంచాలకులు సాలు రెడ్డి, కర్నూలు డివిజన్ మండల వ్యవసాయ అధికారులు, వివిధ పొగాకు కొనుగోలు కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



మంత్రాలయం,మే28,(శ్రీచక్ర):మంత్రాలయంమండల పరిధిలోని మాధవరం గ్రామంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద మంత్రాలయం టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి ఎన్. రాఘవేంద్ర రెడ్డి ఆదేశాల మేరకు మాధవరం మాజీ సర్పంచ్ ఎన్ రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ 104వ జయంతి వేడుకలు కార్యకర్తల మధ్య బుధవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు ప్రజలలో చెరగని ముద్ర వేసుకున్న మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. తెలుగు సినీ చలనచిత్ర లో, రాజకీయంలో ప్రజల మన్ననలను పొందిన ఏకైక వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలం బాషా,బీమా రెడ్డి, కేశయ్య, రాఘప్ప, ఉరుకుందా మరియు టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహానాడుకు తెలుగు తమ్ముళ్ళు..

మంత్రాలయం , మే 28, (శ్రీచక్ర) : కడపలో నిర్వహిస్తున్న మహానాడు సభకు మంత్రాలయం టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి ఆదేశాల మేరకు టిడిపి యువ నాయకులు రామకృష్ణారెడ్డి , రాకేష్ రెడ్డి ఆధ్వర్యంలో రెండవ రోజు నాలుగు మండలాల టీడీపీ ముఖ్య నాయకులు కౌతాళం సురేష్ నాయుడు , ముత్తురెడ్డి , పల్లెపాడు రామిరెడ్డి తో కలిసి దాదాపు 30 ప్రైవేట్ వాహనాలు, 30 స్కూల్ బస్సుల కార్యకర్తలు తరలి వెళ్లారు.



## విద్యుత్ మోటార్ వైర్ తగిలి రైతు మృతి



మంత్రాలయం, మే 28, (శ్రీచక్ర) : విద్యుత్ మోటార్ వైర్ తగిలి రైతు మృతి చెందిన సంఘటనమండల పరిధిలోని 52 బసాపురం గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. మాధవరం హెడ్ కానిస్టేబుల్ వీరేష్ తెలిపిన వివరాలు ప్రకారం గ్రామానికి పిచ్చిగుంట్ల శంకరన్న అనే వ్యక్తి తన కౌలు చేస్తున్న 4 ఎకరాలలో పొలంలో చదును చేసి నీటి సరఫరా కోసం విద్యుత్ మోటారు ఆన్ చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ వైర్ ఎదకు తగిన తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన భార్య పార్వతి మరదలు ఇతర కుటుంబ సభ్యులు వెంటనే వైద్య శాలకు తరలిస్తుండా కల్లుదేవకుంట గ్రామ సమీపంలో మృతి చెందినట్లు మాధవరం హెడ్ కానిస్టేబుల్ వీరేష్ తెలిపారు. భార్య పార్వతి ఫి ర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



## కర్నాటక మద్యం ద్వంసం



మంత్రాలయం, మే 28,(శ్రీచక్ర) : మండల కేంద్రమైన మంత్రాలయంలో కర్నూలు ఎక్సైజ్ సూపరింటెండెంట్ రామకృష్ణ రెడ్డి, సీఐ రామాంజులు ఆధ్వర్యంలో రూ. 1,44,240లు విలువ చేసే కర్నాటక మద్యాన్ని ద్వంసం చేశారు.సీఐ రామాంజులు తెలిపిన వివరాల ప్రకారం.. మంత్రాలయం పోలీస్ స్టేషన్ పరిధిలో పట్టుబడిన కర్నాటక మద్యంను బుధవారం మంత్రాలయం ఊరిబయట నాగలదిన్నె రోడ్డులోని ఖాళీ ప్రదేశం లో ట్రాక్టర్ తో తొక్కించి ద్వంసం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో భీమన్న గౌడ్ తదితర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## సొంత గూటికి చేరిన కాజులూరు వైసీపి నాయకులు. మంత్రి సుభాష్ సమక్షంలో టిడిపి తీర్థం.





కాజులూరు , మే 28 ( శ్రీచక్ర)తెలుగుదేశం పార్టీ మహానాడు వేదిక సాక్షిగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సమక్షంలో రామచంద్రపురం నియోజకవర్గం కాజులూరు మండలంలోని పలువురు వైసిపి పార్టీకి చెందిన నాయకులు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు దీంతో వీరంతా గతంలో తెలుగుదేశం పార్టీ నుండి వైయస్సార్సీపీలోకి వెళ్ళగా మళ్లీ తమ సొంత గూటికి చేరుకున్నారు . బంధనపూడి గ్రామ మాజీ సర్పంచ్ జక్కన సూర్య కుమారి భర్త రాజేష్ ,గొల్లపాలెం మాజీ సర్పంచ్ వడ్డే సత్యవతి భర్త కొండబాబు, యువ నాయకులు తలాటం సత్తిరాజులు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ వీరికి పార్టీ కండువా మెడలో వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ స్వర్ణాంధ్ర రథసారథి, రాష్ట్ర సంక్షేమం, అభివృద్ధి కోసం అలుపెరగని కృషి చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హయాంలోనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని గ్రహించామన్నారు. అలాగే రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ రామచంద్రపురం నియోజవర్గ అభివృద్ధికి ఒకపక్క ప్రభుత్వ పరంగాను, మరోపక్క వ్యక్తిగతంగానూ చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు పట్ల ఆకర్షితులమై తెలుగుదేశం పార్టీలో చేరామన్నారు. ఇకనుంచి తెలుగుదేశం పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ మంత్రి సుభాష్ , తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం ఆధ్వర్యంలో పార్టీ నాయకులు అందర్నీ కలుపుకొని కష్టపడి పనిచేస్తామని అన్నారు. తెలుగుదేశం కుటుంబంలో చేరిన రాజేష్, కొండబాబు, సత్తి రాజులను మంత్రి సుభాష్ తో పాటు, ఆయా మండల అధ్యక్ష, కార్యదర్శిలు, పార్టీ కార్యకర్తలు ఈసంధర్భంగా అభినందనలు తెలియజేసారు

## ఫస్ట్ సెమిస్టరు లో సత్తా చాటిన లయన్ జివి రావు మోడరన్ డిగ్రీ కాలేజీ విద్యార్థులు



రామచంద్రపురం, మే 28(శ్రీచక్ర) బుధవారం ప్రకటించిన ఆదికవి నన్నయ యూనివర్సిటీ డిగ్రీ ఫస్ట్ సెమిస్టర్ ఫలితాలలో రామచంద్రపురం పట్టణం లయన్ జి. వి.రావు మోడరన్ డిగ్రీ కాలేజ్ విద్యార్థులు అత్యుత్తమ గ్రేడ్ పాయింట్లు సాధించి మరోసారి సత్తా చాటారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ డిగ్రీ ఫస్ట్ సెమిస్టర్ ఫలితాలలో తమ బి. ఎస్. సి, బి, కామ్ విద్యార్థులు అత్యధికమంది 8.5 నుంచి 9.5 మధ్యలో గ్రేడ్ పాయింట్స్ సాధించడం సంతోషదాయకమన్నారు. ప్రతి సెమిస్టర్ లో క్రమం తప్పకుండా తమ కాలేజీ విద్యార్థులు యూనివర్సిటీ టాపర్స్ గా నిలుస్తున్నట్లు గుర్తు చేశారు. అనంతరం మోడరన్ కాలేజీ అధినేత డాక్టర్ లయన్ జి.వి. రావు మాట్లాడుతూ అత్యుత్తమ ఫలితాల సాధనకు మెరుగైన అకాడమిక్ ప్లానింగ్ తో బోధన నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థుల్లో కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచే ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఎన్.ఎస్.ఎస్.యూనిట్లను ప్రోత్సహిస్తున్నామన్నారు. వివిధ సామాజిక సేవా కార్యక్రమాల్లో తమ విద్యార్థులు చురుగ్గా పాల్గొనే విధంగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విజేతలుగా నిలిచిన విద్యార్థులను మోడరన్ అధినేత జి. వి. రావు, ప్రిన్సిపాల్ పి. వెంకటేశ్వర్లు,డిగ్రీ అకాడమిక్ డైరెక్టర్ కె.సాయిరాం చౌదరి, డిగ్రీ సిబ్బంది ఈసందర్భంగా అభినందించారు.

## మహానాడు కార్యక్రమంలో గూడూరు ఎమ్మెల్యే పాశం.సునీల్ కుమార్ తో కోట టిడిపి నాయకులు

కోట మే 28 (శ్రీ చక్ర) : కడప జిల్లా కేంద్రంలో జరుగుతున్న తెలుగుదేశం పార్టీ 43వ మహానాడు కార్యక్రమానికి కోట మండలం నుండి పలువురు సీనియర్ టిడిపి నాయకులు గూడూరు ఎమ్మెల్యే పాశం. సునీల్ కుమార్ ను కలిశారు.కోట మండలం నుండి బయలుదేరైన నాయకులు తిరుపతి పార్లమెంట్ మైనార్టీ నాయకులు షేక్.జలీల్ అహ్మద్,మద్దాలి సర్వోత్తమ రెడ్డి,నెల్లూరు కొత్తపాలెం రైతు విభాగ అధ్యక్షులు నెల్లూరు.మోహన్ రెడ్డి, వెంకన్నపాలెం సర్పంచ్ కోకర్ల.మధు యాదవ్,నల్లపరెడ్డి.వినోద్ కుమార్ రెడ్డి, తిరుపతి జిల్లా కార్యనిర్వా హక కార్యదర్శి వాకా.విజయ భాస్కర్ రెడ్డి,మారంరెడ్డి.శ్రీధర్‌రెడ్డి,ఉచ్చూరు.రవీంద్రారెడ్డి,దారా సురేష్, షేక్.సంసుద్దీన్,తూపిలి రాధాకృష్ణారెడ్డి,బూచి.సుబ్రహ్మ ణ్యం, మొగిలిగుంట. వెంకటేశ్వ ర్లు, జనార్దన్, టిడిపినాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.



# సినిమా థియేటర్లలో ఆర్డీవో ఆకస్మిక తనిఖీలు. థియేటర్ల ఆదాయంపై ఆరా





రామచంద్రపురం మే 28(శ్రీచక్ర)రామచంద్రపురం పట్టణంలో గల రాజగోపాల్ థియేటర్లో ఆర్డీవో దేవరకొండ అఖిల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా థియేటర్లో పారిశుద్ధ్యం, తినుబండారాలు, తదితర వాటిని పరిశీలించారు . అలాగే థియేటర్లో టిక్కెట్లు అమ్మకం వంటి వాటిపై కూడా ప్రేక్షకులను ఆరాదీయటంతోపాటు థియేటర్లో సిబ్బందిని సైతం ఆర తీసే రికార్డులు తనిఖీ చేశారు.ఈ ఆకస్మిక తనిఖీల్లో రెవిన్యూ సిబ్బంది ఇంచార్జ్ తహసిల్దార్ మృత్యుంజయరావు ,సత్య ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.థియేటర్ల ఆదాయంపై ఆరా.ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పర్యవేక్షణలో సంబంధిత శాఖలతో సినిమా రంగం అభివృద్ధిపై ఇప్పటికే కొన్ని చర్చలు చేశారు. ఇందులో ఎగ్జిబిటర్లు, పంపిణీదారులు ఒక గ్రూపుగా ఏర్పడి చేస్తున్న వ్యవహారాలతోపాటు ప్రేక్షకులు వెచ్చిస్తున్న మొత్తాలు, అందుకు అనుగుణంగా అతను పొందుతున్న సౌకర్యాలు ఎలా ఉన్నాయి తదితర అంశాలను ఇప్పటికే చర్చించారు. థియేటర్లను సంబంధిత యజమానులు నడపటం లేదని, లీజుదారుల చేతిలోనే అత్యధికంగా ఉన్నాయని అధికారులు తెలిపారు. అయితే లీజుదారుల నుంచి పన్ను సక్రమంగా వస్తుందా లేదా? వివిధ చిత్రాలకు ధరలు పెంచినప్పుడు ఆ మేరకు పన్ను ఆదాయం పెరిగిందా లేదా అని కూడా పన్నుల విభాగం పరిశీలన చేయాలని దిశానిర్దేశం చేశారు.టికెట్ సేల్ కీ, వచ్చే పన్నుకీ ఆదాయం ఏ మేరకు ఉందో చూడాలని నిర్ణయించారు. అదే విధంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సినిమా హాళ్లలో పారిశుధ్య పరిస్థితులను కూడా స్థానిక సంస్థల ద్వారా పర్యవేక్షించనున్నారు. ప్రేక్షకుల నుంచి ప్రభుత్వానికి తరచూ" వస్తున్న ఫిర్యాదుల్లో – సినిమా హాళ్లలో తినుబండారాలు, పానీయాల ధరలు అత్యధికంగా ఉండటం, మంచి నీళ్ల సదుపాయం కూడా సక్రమంగా లేకపోవడం. వీటిపైనా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయనున్నారు. ఈ మేరకు తూనికలు కొలతల అధికారులు ఫుడ్ ఇన్స్పెక్టర్స్ తో తనిఖీలు చేయించడం ద్వారా ప్రేక్షకులకు మెరుగైన సేవలు అందనున్నాయి. ఈ అంశాలపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పౌరసరఫరాలు శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ , సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ లతోపాటు హోమ్ శాఖ, వాణిజ్య పన్నులు, రెవెన్యూ శాఖల మంత్రులతో త్వరలో చర్చించనున్నారు. దీంతో పవన్ కళ్యాణ్ ఎఫెక్ట్తో సినిమా థియేటర్లో ఇకమీదట ఎప్పటికప్పుడు తనిఖీలు తరచూ జరగనున్నాయి.

# యోగాచరణ ద్వారా దేహ దారుఢ్యం: ఆర్డీవో దేవరకొండ అఖిల





రామచంద్రపురం, మే 28 (శ్రీచక్ర) యోగాను తమ దైనందిన జీవితాల్లో భాగంగా యోగాచరణతో దేహ దారుఢ్యంతో పాటు మానసిక ఆరోగ్యమూ సొంతం చేసుకోవాలని ఆర్డిఓ దేవరకొండ అఖిల తెలిపారు. బుధవారం స్థానిక కృతివెంటి పేర్రాజు పంతులు జూనియర్ కళాశాల ఆడిటోరియం నందు యోగాంధ్ర – 2025 భాగంగా యోగ అభ్యసన కార్య క్రమాలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ ప్రతి కుటుంబానికి, ప్రతి వ్యక్తికీ యోగాను చేరువచేసేందుకే యోగాంధ్ర కార్యక్రమాల ను 26 రోజులు 26 ఇతివృత్తాలతో అమలు చేయడం జరుగుతుంద న్నారు కోట్లమందికి యోగాను చేరువచేసేం దుకు పెద్ద ఎత్తున కృషి జరుగుతోందన్నారు ప్రతిఒక్కరూ తమ జీవితంలో యోగాను దినచర్యలో భాగంగా చేసుకోవాలన్నారు శ్వాసపై ధ్యాసతో తనువు మనసును ఏకంచేసి సునం వన్న ఆరోగ్యాన్ని బాటలు వేసే యోగా ఔన్నత్యాన్ని ప్రతి కుటుంబానికి, ప్రతి వ్యక్తికీ చేరువచేసే ఉద్దేశంతో గౌరవ ముఖ్యమంత్రి మార్గనిర్దే శనంతో రాష్ట్ర ప్రభుత్వం నెల రోజుల పాటు యోగాంధ్ర కార్యక్రమాలను నిర్వహిస్తోందన్నారు, రైతులు, కార్మికులు, ఉపాధి హామీ శ్రామికులు, సీనియర్ సిటిజన్స్, దివ్యాంగులు.. ఇలా సమాజంలోని ప్రతివర్గా నికి యోగాను నిర్వహిం చడం జరుగుతుందని. ట్రైనర్లతో ప్రజలకు యోగాసనాలు నేర్పిం చడం జరుగుతోందని తెలిపారు. యోగా ప్రయోజ నాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పిస్తున్నామని, ప్రజలు తమ జీవనశైలిలో యోగాను భాగం చేసుకొని జీవితాంతం అభ్యసించేలా ప్రోత్సహిస్తున్నామన్నారు. భారతీయ వారసత్వ సంపద అయిన యోగాను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు యోగా భ్యసనతో శారీరక, మానసిక ఆరోగ్యానికి మేలు చేకూరుతుంద న్నారు వయస్సుతో నిమిత్తం లేకుండా ప్రతి ఒక్కరూ నిత్యం యోగా సనాలు వేస్తూ ఆరోగ్యం కాపాడుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కెవి ఆర్ రాజు ట్రైనర్ తొగర మూర్తి, పట్టణ ప్రముఖులు గాదంశెట్టి శ్రీధర్ తది తరులు పాల్గొన్నారు

## టిడిపి నాయకులు యరగల.వీరయ్య ఆధ్వర్యంలో..., వెంకన్నపాలెంలో ఘనంగా ఎన్టిఆర్ జయంతి...,




కోట మే 28 (శ్రీ చక్ర) : కోట మండలం వెంకన్నపాలెం పంచాయతిలో టీడీపీ నాయకులు యరగల.వీరయ్య ఆధ్వర్యంలో ఎన్టిఆర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బుధవారం ఎన్ టి ఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి కేక్ కట్ చేశారు. అనంతరం టిడిపి నాయకులు యరగల. వీరయ్య మాట్లాడుతూ నందమూరి తారక రామారావు తెలుగు సినిమా నటుడుగా,తెలుగుదేశం పార్టీ స్థాపకుడు గా,ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రిగా ప్రజలు మన్ననలు పొందిన మహానుభావుడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వెంకన్నపాలెం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉలస.శీనయ్య,ముచ్చకాయల.పవన్ కుంవార్ , విన్నవాల శ్రీకాంత్,వంకా.కోటేశ్వరరావు,తదితర టిడిపి నాయకులు,కార్యకర్తలు, అభిమానులు ఎన్టీఆర్ జయంతి వేడుకల్లో పాల్గొని విజయవంతం చేశారు.

## జనతా క్లినిక్ లో స్వర్ణ బిందుప్రాశన ప్రతి నెల పుష్యమి నక్షత్రం రోజున పిల్లలకు ఆయుర్వేదంలోని రోగ నిరోధక కార్యక్రమం వయసు జీరో నుండి 14 సంవత్సరాలు పిల్లలు


కోట మే 28 (శ్రీ చక్ర) : పిల్లలకు ఆయుర్వేదంలోని రోగనిరోధక కార్యక్రమంలో భాగంగా 14 సంవత్సరాల లోపు పిల్లలకు జీర్ణ క్రియ,జ్ఞాపకశక్తి మెరుగుపరచడంతోపాటు చర్మకాంతి ని కూడా పెంచుతుందని జనతా క్లినిక్ డాక్టర్ ఎమ్.జగదీష్ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం డాక్టర్ జగదీష్ మాట్లాడుతూ మీ బిడ్డకు బంగారు ఆరోగ్యం కోసం ఒక చుక్క బంగారంతో జ్ఞాపకశక్తి గ్రహణ శక్తి పెంచడంలో సహాయపడుతుందని, అదేవిధంగా శ్రద్ధ ఏకాగ్రత,అభ్యసన సామర్థ్యాలు,పిల్లలు అన్ని విషయాల పట్ల చురుగ్గా తెలివిగా ఉంటారన్నారు.ఉత్తమ రోగ నిరోధక శక్తిని పెంచడమే కాకుండా బిడ్డను బలంగా చేస్తుందని, అంటువ్యాధులు,అలర్జీల నుండి బలమైన రక్షణకు సహాయపడుతుందన్నారు.దంతాలు ఏర్పడే దశలో వచ్చే వ్యాధులను నివారించడం,సీజనల్ మార్పుల వల్ల వచ్చే వ్యాధుల నుండి రక్షణ కల్పిస్తూ భౌతిక అభివృద్ధిలో భాగంగా వినికిడి శక్తిని ప్రసంగం,దృష్టి తీక్షతను మెరుగుపరుస్తూ మనసు,శరీరం వేగంగా చురుకుగా మారుతుందన్నారు.అంతేకాకుండా ఆకలి,జీర్ణక్రియకు తోడ్పాటు అందిస్తుందన్నారు.ఈ స్వర్ణ బిందుప్రాసనను కనీసం 24 నెలలు ఉపయోగిస్తే మంచి ఫలితాలు వస్తాయని, ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని తెలియజేశారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనే వారు కోట మండలం ఎన్సిఆర్ నగర్ లో ఉన్న జనతా క్లినిక్ ఆసుపత్రి లో 97385 77366,96424 14572 ఈ ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చునని తెలిపారు.


## జరుగుమల్లి వారి వివాహానికి హాజరైన పలువురు రాజకీయ నాయకులు

కోట మే 28 (శ్రీ చక్ర) : కోట మండలం జరుగుమల్లి గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జరుగుమల్లి బుజ్జయ్య మనుమరాలు(వెంకటకృష్ణయ్య కుమార్తె) చి : సౌ : రోస్ లీనా,కోట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బొర్రా.పద్మమ్మ మేనల్లుడు చి :రాజేంద్ర వివాహ ఆహ్వానం మేరకు కోట పట్టణంలోని షాదీ మంజిల్ కళ్యాణ మండపమునకు ఉమ్మడి నెల్లూరు జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గూడూరు నియోజకవర్గ ఇన్చార్జి మేరిగ. మురళీధర్,టిడిపి సీనియర్ నాయకులు నల్లపురెడ్డి.జగన్మోహన్ రెడ్డి,పలగాటి. సంపత్ కుమార్ రెడ్డి,సన్నారెడ్డి చెంచు రాఘవ రెడ్డి, కార్తికేయ మినరల్స్ అధినేత రాయపు.సుబ్రహ్మణ్యం,నరమాల. రమణయ్య, వైసీపీ నాయకులు ఉలసా. కనస్తారయ్య యాదవ్.వైసీపీ మండల జాయింట్ సెక్రటరీ పాముల సురేంద్ర, జరుగుమల్లి.బుజ్జయ్య,వెంకట కృష్ణయ్య, పద్మమ్మ పాల్గొన్నారు.



## ఘనంగా దత్త పాదుకా ప్రతిష్ఠా మహోత్సవం





కాకినాడజిల్లా ,అన్నవరం మే 28 (శ్రీచక్ర) :స్థానికశ్రీగురు దత్తాత్రేయ స్వామివారి దేవాలయంలో సాల గ్రామ శిల దత్త పాదుకా ప్రతిష్ఠా మహోత్సవ కార్యక్రమం రెండు రోజులు పాటు అత్యంత వైభవంగా నిర్వహించారు.× ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఉదయం దత్తాత్రేయ స్వామివారికి ప్రాతఃకాలార్చన అనంతరం విఘ్నేశ్వర పూజ , పుణ్యాహవాచనం , పరిషత్ ప్రాయశ్చిత్తం , పంచగవ్య ప్రాశన , రక్షాబంధనం , రుత్విక్ వరుణ , మంటపారాధన , అంకురార్పణ , దత్త మూల మంత్ర జపం. మధ్యాహ్నం మూలమంత్ర హోమం, సాలగ్రామ శిల పాదుకలకు జలాధివాసం , క్షీరాధివాసం , ధాన్యాదివాసం , పుష్పాది వాసం, శయ్యాదివాసం, నిర్వహించి నీరాజనం మంత్రపుష్పాలు సమర్పించారు. బుధవారం ఉదయం స్వామికి ప్రాతఃకాలార్చన నిర్వహించి 08.25 నిమిషములకు గర్భాలయంలో పండితుల వేద మంత్రాలు, మంత్రోచ్చారణల నడుమ దత్త న్యాసం చేసి పాదుకలు ప్రతిష్ఠ చేసి కళాన్యాసం గావించి ప్రాణప్రతిష్ఠ చేశారు.× అనంతరం షోడశోపచార పూజలు చేసి నీరాజన మంత్రపుష్పాలు సమర్పించి హోమ పూర్ణాహుతి సమర్పించారు. అనంతరం భక్తులందరికీ ప్రసాద వితరణ చేయడం జరిగింది. ×ఈ కార్యక్రమం శ్రీ సత్య దత్త వైదిక సమాఖ్య ఆధ్వర్యంలో మహేంద్రవాడ. జగదీష్ శర్మ చేతులమీదుగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మహానాడు కార్యక్రమంలో గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ తో టిడిపి నాయకులు...,విద్యానగర్ నుండి వాక విజయభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో మహానాడుకు బయలుదేరారు...,

కోట మే 28 (శ్రీచక్ర) : కడపలో జరుగుతున్న మహానాడు కార్యక్రమంలో గూడూరు శాసన సభ్యులు పాశం.సునీల్ కుమార్ ఆదేశాల మేరకు తిరుపతి జిల్లా కార్య నిర్యా వాకా. కార్యదర్శి వాకా.విజయ భాస్కర్ రెడ్డి గారి ఆధ్యారంలో కోట మండలం విద్యానగర్ నుండిమహానాడు కార్యక్రమానికి బయులుదేరారు.ఈ కార్యక్రమానికి తిరుపతి జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి వాక విజయభాస్కర్ రెడ్డి, కోట మాజీ ఎంపీపీ నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి,తదితర విద్యానగర్,చెంధోడు పంచాయతీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# మహానాడులో అంతా చినబాబుదే

కడప, మే 28, కడప మహానాడులో నారా లోకేశ్ స్పెషల్ అట్రాక్షన్ గా నిలిచారు. మహానాడు వేదికగా ఆరు శాసనాలను ప్రకటించారు. నారా లోకేశ్ ప్రసంగం కూడా కార్యకర్తలే తనకు అధినేతలు ఆయన చెప్పుకొచ్చారు. భవిష్యత్ లో తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలకే పెద్దపీట వేస్తుందని కూడా మహానాడు వేదికగా లోకేశ్ హామీ ఇచ్చారు. కార్యకర్తలు నేతలపైన ఆధారపడవద్దని జనంలోకి వెళ్లాలని, అప్పుడే వెతుక్కుంటూ తెలుగుదేశం పార్టీ మీ వెంట వస్తుందని నారా లోకేశ్ అసలు సీక్రెట్ చెప్పుకొచ్చారు. కార్యకర్తల సంక్షేమానికి తమ పార్టీ ఎప్పుడూ పాటుపడుతూనే ఉంటుందని, అందుకే దేశంలో ఏ పార్టీకి లేనంతగా కోటి సభ్యత్వాలు ఒక్క తెలుగుదేశం పార్టీకి మాత్రమే ఉన్నాయని లోకేశ్ అన్నారు.. ఇక నారా లోకేశ్ ఈ మహనాడులో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎన్నికవుతారన్న ప్రచారం ఊపందుకోవడంతో ఉన్నత స్థాయిలో ఉన్న నేతల నుంచి దిగువ స్థాయి నేతల వరకూ నారా లోకేశ్ దృష్టిలో పడటానికి ప్రయత్నించేందుకు ఎక్కువ పాటుపడుతున్నట్లు కనిపించింది. నారా లోకేశ్ ప్రసంగానికి మంచి రెస్పాన్స్ రావడం బట్టి లోకేశ్ నాయకత్వాన్ని తాము సమర్థిస్తున్నామని చప్పట్లతో చెప్పకనే నేతలు, కార్యకర్తలు చంద్రబాబుకు చెప్పేశారు. ప్రధానంగా తనకు పుంగనూరులో అంజిరెడ్డి తాత, మంజుల అక్క, పల్నాడులో తోట చంద్రయ్య తనకు స్ఫూర్తి అంటూ చెప్పుకొచ్చిన లోకేశ్ వారిని ఆదర్శంగా తీసుకుని తాను ముందుకు వెళతానని కూడా చెప్పుకొచ్చి కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపారు... నారా లోకేశ్ కు ఈ మహానాడు ఎంతో ప్రత్యేకం. ఇప్పటి వరకూ ఎన్ని మహానాడులు జరిగినప్పటికీ గత మహానాడులో పార్టీ అధికారంలో లేదు. అయినా లోకేశ్ అప్పుడు తన ప్రసంగంతో కొంత కార్యకర్తల్లో ఉత్సాహం నింపినా, కడప జిల్లాలో జరిగే మహానాడు మాత్రం తనలోని నాయకుడిని కార్యకర్తలకు చూపించిన తర్వాత మాత్రమే ఆయన లీడర్ గా ఎదిగానని చెప్పుకోవడానికి ఏమాత్రం సంకోచించలేదు. 2019 ఎన్నికల్లో ఓటమి పాలయిన మంగళగిరి నుంచి మాత్రమే పోటీ చేసి తిరిగి గెలవడంతో పాటు యువగళం పాదయాత్రతో కార్యకర్తలను, నేతలను ఏకం చేయడంలో లోకేశ్ సక్సెస్ అయిన తీరు కూడా పార్టీలో ఆయన ఎదుగుదలకు కారణమయిందని చెప్పాలి. అందుకే లోకేశ్ వెనక ఎవరు ఉన్నారన్నది పక్కన



పెడితే ఆయన ఆలోచనలు, తీసుకునే నిర్ణయాలు, అందుబాటులో ఉండే సమయం వంటివి అదనపు బలాలుగా మారాయని చెప్పకతప్పదు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాలను పరిశీలిస్తే ఆశ్చర్యకరమైన విషయాలు బయటకు వస్తాయి. తెలుగుదేశం పార్టీ స్థాపించి దాదాపు నాలుగు వసంతాలు కావడంతో అక్కడ పుట్టి.. పెరిగిన రాజకీయ నేతలు తర్వాత మంచి స్థానంలోకి వెళ్లారు. కొందరు ముఖ్యమంత్రులు కాగా, మరికొందరు కీలకమైన మంత్రి పదవులను దక్కించుకున్నారు. ఒకప్పుడు కాంగ్రెస్ నుంచి వచ్చి బయటకు వెళ్లిన వారు ఇతర పార్టీల్లో చేరి మంత్రులుగా చేరిన వారు అధికంగా కనిపించే వారు. కానీ ఇప్పుడు మాత్రం రెండు తెలుగు రాష్ట్రాల్లో తెలుగుదేశం పార్టీ నుంచి వచ్చిన వాళ్లే మంత్రులు, ముఖ్యమంత్రులుగా అధికంగా ఉండటం కనిపిస్తుంది. టీడీపీ ఆవిర్భావం నుంచి ఉన్న వాళ్లు వివిధ కారణాలతో పార్టీ మారి ముఖ్యమంత్రులగానో, మంత్రులుగానో మారిపోయారు. తాజాగా మహానాడు కడపలో జరుగుతున్న సమయంలో ఈ అంశం హాట్ టాపిక్ గా మారింది. ఎన్టీఆర్ హయాం నుంచి మహానాడు ప్రారంభమయింది. నాడు మహానాడులో పాల్గొని తర్వాత రాజకీయాల్లో ఉన్నత స్థాయికి వెళ్లిన వారు, అమాత్యపదవులు అందుకున్న వారు ఎందరో ఉన్నారు. ఇప్పుడు రెండు తెలుగు రాష్ట్రాలలో ఎక్కువ మంది పొలిటీషియన్స్ తెలుగుదేశం పార్టీలో రాజకీయ ఓనమాలు దిద్ది తర్వాత ఎదిగి బుగ్గకార్లు ఎక్కిన వారు అనేక మంది ఉన్నారు. మహానాడులో ఇది చర్చనీయాంశంగా మారింది. అతెందుకు రెండు తెలుగు రాష్ట్రాలు విడిపోయిన తర్వాత తెలంగాణకు ముఖ్యమంత్రులు అయిన ఇద్దరూ టీడీపీకిచెందిన వారే. కేసీఆర్, రేవంత్ రెడ్డి అక్కడి నుంచి వచ్చిన వారే. నాడు జరిగిన మహానాడులో వారు చేసిన ఉపన్యాసాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అందుకే నేటి తరం రాజకీయ నేతలకు మహానాడుతో విడదీయరాని బంధం ఉంది. నాడు మహానాడు వేదికపై ఉన్న రోజా, అవంతి శ్రీనివాస్, కొడాలి నాని, విడదల రజిని వంటి వారు వైసీపీ మంత్రులయ్యారు. ఇక కేసీఆర్ పదేళ్లు పాటు అధికారంలో ఉన్నప్పుడు కేబినెట్ లో ఉన్న వారిలో ఎక్కువ మంది టీడీపీ నుంచి వచ్చిన వారే. గంగుల కమలాకర్, ఎర్రబెల్లి దయా కర్ రావు, కడియం శ్రీహరి, తలసాని శ్రీనివాస యాదవ్ వంటి వారు మంత్రి పదవులు దక్కించుకున్నారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి కేబినెట్ లోనూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు తుమ్మల నాగేశ్వరరావు, సీతక్క వంటి టీడీపీ నుంచి ఓనమాలు నేర్చుకుని వచ్చిన వారే. అందుకే టీడీపీ ఇప్పుడు రెండు రాష్ట్రాల్లో రాజకీయంగా ఎదిగేందుకు వేదికగా మారిందని చెప్పాలి.

# కడప గడపలో పట్టు కోసం ప్లాన్

కడప, మే 28,పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నుంచి సామాన్య టీడీపీ కార్యకర్త వరకూ అందరికీ ఆమోదయోగ్యంగా నిలిచింది కడపలో మహానాడు నిర్వహణ. ఇదే వేడుకలో చిన్నబాబు లోకేష్ ను ప్రమోట్ చేస్తారని వార్తలు వస్తుండగా..మహానాడు వేదికను ఫిక్స్ చేసిన లోకేష్ పార్టీలో అందరి అభిమానాలు అందుకుంటున్నారు.తెలుగుదేశం పార్టీ పండుగ మహానాడుకు రంగం సిద్ధమైంది. కడప జిల్లాలో మంగళవారం నుంచి మూడు రోజుల పాటు మహానాడు నిర్వహణకు సంబంధించి ఏర్పాట్లు పూర్తయ్యాయి. కడప నగరం ఎటుచూసినా పసుపే కనిపిస్తోంది. 250 ఎకరాల సువిశాల ప్రాంగణంలో మహానాడు నిర్వహణకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అయితే ఈసారి కడపలో మహానాడు నిర్వహణకు ఒక ప్రత్యేకత ఉంది. ఉమ్మడి రాష్ట్రంలో తొలిసారి కడపలో మహానాడును నిర్వహించడం ప్రత్యేకతగా చెప్పుకోవచ్చు. అయితే ఈ ఆలోచన చేసింది మాత్రం ఒకే ఒకరు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో గెలుపుతో ఊపు మీద ఉన్న తెలుగుదేశం పార్టీకి చిరస్మరణీయమైన గుర్తుగా ప్రత్యర్థి అడ్డాలో మహానాడును నిర్వహిద్దామని యువనేత నారా లోకేష్ ప్రతిపాదన చేశారు. రాయలసీమ.. అందునా వైఎస్ కుటుంబ అడ్డా కావడంతో ఎన్నెన్నో సందేహాలు వ్యక్తమయ్యాయి. కానీ వాటన్నింటినీ పటాపంచలు చేస్తూ నారా లోకేష్ ప్రతిపాదనకు జై కొట్టింది టీడీపీ హై కమాండ్. లోకేష్ ప్రతిపాదనకు పార్టీ శ్రేణుల నుంచి ఆత్మీయ స్వాగతం లభించింది. దాని ఫలితమే పసుపుమయమైన కడన నగరం. పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నుంచి సామాన్య టీడీపీ కార్యకర్త వరకూ అందరికీ ఆమోదయోగ్యంగా నిలిచింది కడపలో మహానాడు నిర్వహణ. ఇదే వేడుకలో చిన్నబాబు లోకేష్ ను ప్రవెూట్ చేస్తారని వార్తలు వస్తుండగా..మహానాడు వేదికను ఫిక్స్ చేసిన లోకేష్ పార్టీలో అందరి అభిమానాలు అందుకుంటున్నారు.నారా లోకేష్ ఒక నాయకుడే అని ఎద్దేవా చేసిన వారు ఉన్నారు. ఆయనకు అంత సీన్ లేదులే అని ఎగతాళి చేశారు. రాజకీయంగా పనికి రారంటూ ముద్ర వేశారు. వ్యక్తిత్వ హనానికి పాల్పడ్డారు .బాడీ షేమింగ్ పై మాట్లాడిన వారు ఉన్నారు. నారా లోకేష్ ను టార్గెట్ చేసుకోవడానికి వందలాది సోషల్ మీడియా సైన్యం.. అంతకు మించి నేతల గణం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉండేది. కానీ అన్నింటినీ అధిగమించారు. సవాళ్లను ఎదుర్కొన్నారు. తనను తాను నిరూపించుకున్నారు. సుదీర్ఘ కాలం పాదయాత్ర చేశారు. రాళ్లను పూలుగా మార్చుకొని నిలబడ్డారు. పోయిన చోటే వెతుక్కొని పోరాటం చేసి అనుకున్నది సాధించారు. అయితే 2014 నుంచి 2019 మధ్య లోకేష్ అలుపెరగకుండా శ్రమించారు. అన్నింటికీ మించి తెలుగుదేశం పార్టీని ఏకతాటిపైకి తేగలిగారు. పార్టీని కష్టకాలంలో తన పాదయాత్రతో నిలబెట్టారు. తండ్రి చంద్రబాబు అరెస్టుతో పార్టీని నిర్వీర్యం చేయాలన్న ప్రత్యర్థి అంచనాలను తారుమారు చేశారు. ఏకంగా ప్రత్యర్థి ఇలాకాలో టీడీపీ కూటమి విజయాన్ని శాసించారు. దానిని దశాబ్దాల కాలం సుస్థిరం చేసుకునేందుకే కడపలో మహానాడు నిర్వహించాలని ప్రతిపాదన చేశారు లోకేష్. దానికి పార్టీ నుంచి సంపూర్ణ మద్దతు లభించడంతో రెట్టింపు ఉత్సాహంతో ఇప్పుడు కడపలో మహానాడు మూడు రోజుల పాటు జరగనుంది.రాయలసీమ అంటే వైఎస్సార్ కాంగ్రెస్.. వైఎస్సార్ కాంగ్రెస్ అంటే రాయలసీమ అన్నట్టు పరిస్థితి ఉండేది. అంతలా ఉండేది ప్రాంతీయ అభిమానం. 2014 ఎన్నికల్లో రాయలసీమలో వైఎస్సార్ కాంగ్రెస్ దే పైచేయి. టీడీపీ కంటే వైసీపీ ఎక్కువ స్థానాలు సాధించింది. 2019లో అయితే వైసీపీ క్లీన్ స్వీప్ చేసింది. కుప్పం నుంచి చంద్రబాబు, హిందూపురం నుంచి నందమూరి బాలక్రిష్ణ, ఉరవకొండ నుంచి పయ్యావుల కేశవ్ మాత్రమే గెలిచారు. ఇటువంటి క్లిష్ట పరిస్థితుల్లో రాయలసీమపై ఫోకస్ పెంచారు లోకేష్. తన సుదీర్ఘ పాదయాత్రను కుప్పం నుంచి ప్రారంభించారు. దారిపొడవునా వైసీపీ ప్రభుత్వంతో పాటు శ్రేణుల నుంచి అభ్యంతరాలు, ప్రతిఘటనలు ఎదురైనా బలంగా నిలబడ్డారు. వివాద రహితంగా, గాంధేయవాదంతో తాను పాదయాత్రను పూర్తిచేశారు. ప్రజలతో మమేకమయ్యారు. పాదయాత్రకు ఎదురైన అడ్డంకులను ప్రజలకు కళ్లకు కట్టినట్టు చూపించారు. టీడీపీ కూటమి అధికారంలోకి వస్తే రాయలసీమ స్వరూపమే మారిపోతుందని హామీ ఇచ్చారు. అందుకే అధికారంలోకి వచ్చిన వెంటనే పరిశ్రమలు, గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టుల్లో రాయలసీమకే అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నారు. పారిశ్రామికీకరణకు రాయలసీమ సరైన భవిత అని టీడీపీ కూటమి ప్రభుత్వం సంకేతాలు పంపుతుండడంతో రాయలసీమలో టీడీపీ మరింత బలపడేలా ఉంది.కడపలో మహానాడును నిర్వహించడం ద్వారా ప్రత్యర్థికి సరైన సవాల్ పంపాలని నారా లోకేష్ భావించారు. అదే సమయంలో పార్టీలో యువరక్తం ఎక్కించాలని భావిస్తున్నారు. అందుకు మహానాడు కూడా వేదిక కానుంది. పార్టీలో వరుసగా మూడుసార్లు పార్టీ పదవులు చేపట్టిన వారు స్వచ్ఛందంగా తప్పుకోవాలని ప్రతిపాదన పెట్టిన లోకేష్ సంచలనానికి తెరలేపారు. అందులో భాగంగానే ఈసారి లోకేష్ కు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఇస్తారని అంతా భావిస్తున్నారు. అయితే మరో నాలుగు దశాబ్దాలకుగాను టీడీపీ ఉనికి చాటుకునేలా బలమైన నాయకత్వానికి దిశ నిర్దేశం చేసేలా మహానాడు తీర్మానాలు ఉండబోతున్నాయని తెలుస్తోంది. అందుకే కడప వేదికగా భవిష్యత్ నిర్దేశం చేస్తే బాగుంటుందనే నారా లోకేష్ ఇక్కడే మహానాడును ఫిక్స్ చేశారు. అయితే ఈ నిర్ణయం రాజకీయ విశ్లేషకులను సైతం విస్మయపరుస్తోంది.

# మహిళల భద్రత కోసం శక్తి యాప్

విజయవాడ, మే 28, ఏపీలో మహిళల భద్రత కోసం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శక్తి వాట్సాప్ నంబర్‌ను అందుబాటులోకి తీసుకు వచ్చారు. వాట్సాప్ భాగస్వామ్యంతో అత్యవసర సమయాల్లో మహిళలు నేరుగా ఫిర్యాదు చేయొచ్చు. వాట్సాప్ కాల్, సాధారణ ఫోన్ కాల్ చేసినా బాధితులను వేగంగా గుర్తించి శక్తి టీమ్స్ సాయం చేస్తాయి.ఏపీలో మహిళల భద్రత కోసం "శక్తి వాట్సప్ నంబర్"ను ఏపీ పోలీస్ శాఖ అందుబాటులోకి తీసుకొచ్చింది. అత్యవసర సమయాల్లో కాల్ చేసినా, మెసేజ్ చేసినా స్పందించేలా వాట్సాప్ నంబర్‌ను అందుబాటులోకి తెచ్చాయి.మహిళలు అత్యవసర సమయాల్లో నేరుగా పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు శక్తి వాట్సాప్ నంబర్ 79934 85111 ను డీజీపీ హరీష్ గుప్తా మంగళవారం ప్రారంభించారు. మహిళలు, చిన్నారుల భద్రత కోసం ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ భాగస్వామ్యంలో ఈ సేవల్ని ప్రారంభించారు.ఏపీ ప్రభుత్వం కొద్ది నెలల క్రితం తీసుకొచ్చిన "శక్తి" యాప్‌కు ప్రజల నుంచి చక్కటి ఆదరణ లభించింది. ఈ క్రమంలో మహిళల భద్రత కోసంఉమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ వింగ్" ఆధ్వర్యంలో శక్తి వాట్సప్ నంబర్ 79934 85111 అందుబాటులోకి తీసుకు వచ్చారు.మంగళగిరి రాష్ట్ర పోలీస్ ప్రధాన కార్యాలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో డీజీపీ హరీష్ కుమార్ గుప్తా శక్తి వాట్సప్ నంబర్ ను ప్రారంభించారు. ఆపదలో ఉన్న మహిళలు శక్తి వాట్సప్ నంబరుకు కాల్ చేసినా, మెసేజ్ చేసినా సంబంధిత కమాండ్ కంట్రోల్ రూమ్ కు సంకేతాలు వెళ్లిన వెంటనే శక్తి టీమ్స్ సత్వరమే స్పందించి ఆపదలో ఉన్న మహిళలను ఆదుకుంటాయని చెప్పారు.24/7 శక్తి వాట్సాప్ నంబర్ అందుబాటులో ఉంటుందని డీజీపీ వివరించారు. సాంకేతికత సహాయంతో మహిళలు, చిన్నారులపై జరిగే అఘాయిత్యాలకు చెక్ పెట్టేందుకు ఈ నంబర్ ఉపయోగపడుతుందని చెప్పారు. మహిళలు విధిగా తమ మొబైల్ లో శక్తి వాట్సప్ నంబర్ ను సేవ్ చేసుకోవాలరి ఐజీ రాజకుమారి కోరారు

# విజయవాడ నుంచ నేరుగా విదేశాలకు...

విజయవాడ, మే 28, విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయానికి ప్రముఖుల తాకిడి విపరీతంగా పెరుగుతోంది. దీంతో మరో మూడు నెలల్లోనే ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ భవనాన్ని పూర్తి చేయాలని నిర్ణయించుకున్నట్లు ఎయిర్ పోర్టు అభివృద్ధి కమిటీ ఛైర్మన్, ఎంపీ వ్లలభనేని బాలశౌరి తెలిపారు. అలాగే 2028వ సంవత్సరం నుంచి నేరుగా అమెరికాలోని న్యూయార్క్ పట్టణానికి విమానం ఎగిరేలా సేవలు అందుబాటులోకి తేవడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. అలాగే విదేశాలకు చెందిన ఎమిరేట్స్ విమానాలను కూడా నడిపేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయానికి ప్రముఖుల తాకిడి విపరీతంగా పెరుగుతోంది. దీంతో మరో మూడు నెలల్లోనే నూతన ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ భవనాన్ని పూర్తి చేయాలని ఎయిర్ పోర్టు అభివృద్ధి కమిటీ ఛైర్మన్, ఎంపీ వల్లభనేని బాలశౌరి తెలిపారు. అంతేకాకుండా 2028 నాటికి విమానాశ్రయం నుంచి నేరుగా అమెరికాలోని న్యూయార్క్ పట్టణానికి విమాన సేవలను అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించుకున్నట్లు వివరించారు. అలాగే ఇతర దేశాలకు చెందిన ఎమిరేట్స్ విమానాలను కూడా ఇక్కడి నుంచి నడిపేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు.విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించింది. ఇందులో ఎయిర్ పోర్టు అభివృద్ధి కమిటీ ఛైర్మన్, ఎంపీ వల్లభనేని బాలశౌరి, వైస్ ఛైర్మన్ ఎంపీ కేశినేని శివనాథ్, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, ఇంఛార్జీ కలెక్టర్ గీతాంజలి శర్మ, డైరెక్టర్ లక్ష్మీకాంత రెడ్డి, జీఎం రామాచారి, ఎస్పీ గాంగాధర రావు, అధికారులతో కలిసి పాల్గొని.. విమానాశ్రయ అభివృద్ధితో పాటు ప్రయాణికుల సమస్యలపై చర్చించారు. ముఖ్యంగా ప్రతి రాష్ట్రానికి అనుసంధానం అయ్యేలా విమాన సర్వీసులు నడిపేందుకు వివిధ విమానయాన సంస్థలతో సంప్రదించినట్లు చెప్పారు.ఇవి మాత్రమే కాకుండా విజయవాడ నుంచి శ్రీలంక, సింగపూర్, థాయ్ లాండ్, దుబాయ్ లకు ఎమిరేట్స్ విమానాలు అందుబాటులోకి తీసుకు రావాలని ప్రయత్నిస్తున్నామన్నారు. అలాగే ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ పనులు 70 శాతం పూర్తి అయ్యాయని మంత్రి బాలశౌరి వివరించారు. అలాగే ప్రతి నెలా ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు కూడా సమీక్షిస్తున్నట్లు తెలిపారు. అలాగే విమానాశ్రయంలో తెలుగు సంస్కృతి, సంప్రదాయం ఉట్టిపడేలా టెర్మినల్స్ నిర్మించేందుకు ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. అందులో ప్రాచీన సంస్కృతి, కూచిపూడి భంగిమలు ఉంటాయన్నారుసీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, మంత్రి లోకేశ్ ల ఆదేశాలతోనే.. 12 డిజైన్లను మార్పు చేసేందుకు నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి కేశినేని చిన్నా చెప్పారు. వారణాసి, కొచ్చి, అహ్మదాబాద్ లకు కొత్త సర్వీసులు నడిపేందుకు సమాలోచనలు చేస్తున్నట్లు వివరించారు.

# టీడీపీ టచ్ లోకి మరో ఎంపీ

విజయవాడ, మే28, వైసీపీ నుంచి ఒక్కొక్క నేత పార్టీని వీడి వెళ్లిపోతున్నారు. ముఖ్యమైన నేతలు ఇప్పటికే పార్టీని వదిలివెళ్లిపోవడంతో ఇప్పటికే కొన్ని నియోజకవర్గాల్లో ఆ ప్రభావం పడిందనే చెప్పాలి. అదే సమయంలో జగన్ వ్యవహార శైలిని నచ్చని మరికొందరు కూడా పార్టీని వీడి వెళ్లేందుకు సిద్ధమవుతున్నారని తెలిసింది. త్వరలోనే ఒక ముఖ్యనేత కీలక ప్రకటన చేయనున్నట్లు సమాచారం. గత ప్రభుత్వ హయాంలో కీలకంగా వ్యవహరించిన నేత పార్టీకి త్వరలోనే గుడ్ బై చెప్పనున్నారని అందుతున్న సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. టీడీపీ నేతల ప్రలోభాల వల్ల కావచ్చు. లేదా జగన్ వ్యవహార శైలి ఇక మారదని భావించి పార్టీని వీడటమే మంచిదన్న నిర్ణయానికి ఆయన వచ్చినట్లు తెలిసింది. వైసీపీని ఇప్పటికే మాజీ మంత్రులు బాలినేని శ్రీనివాసులురెడ్డి, అవంతి శ్రీనివాస్ లతో పాటు సామినేని ఉదయభాను, కిలారు రోశయ్య కూడా పార్టీని వీడారు. దీంతో పాటు విజయసాయిరెడ్డి కూడా పార్టీకి రాజీనామా చేసి రాజకీయాలకు ప్రస్తుతం దూరంగా ఉంటున్నారు. ఇక ఇదే సమయంలో మోపిదేవి వెంకటరమణ నమ్మకమైన నేతగా ఉన్న ఆయన కూడా పార్టీకి గుడ్ బై చెప్పారు. రాజ్యసభ సభ్యులు నలుగురు రాజీనామా చేసి వెళ్లిపోవడంతో ఇక ఎవరూ రాజీనామా చేసే అవకాశం లేదని చెబుతున్నారు. కానీ వైసీపీ హయాంలో కీలకంగా వ్యవహరించిన వారిపై వరస కేసులు నమోదు అవుతుండటంతో పార్టీని వీడే వారి సంఖ్య ఎక్కువగా ఉంటుందని చెబుతున్నారు. జగన్ ను మానసికంగా దెబ్బకొట్టాలంటే వైసీపీ నుంచి అవసరం లేకపోయినా పార్టీలో తీసుకునేందుకు టీడీపీ సిద్ధమయింది. ఇందులో భాగంగా మరొక రాజ్యసభ సభ్యుడికి గాలం వేసినట్లు తెలిసింది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రాజ్యసభ పదవి పొందిన వారిలో ఒకరితో టీడీపీ నేతలు టచ్ లోకి వెళ్లారని చెబుతున్నారు. ప్రస్తుతం వైసీపీలో ఏడుగురు రాజ్యసభ సభ్యులున్నారు. వారిలో వైవీ సుబ్బారెడ్డి, గొల్ల బాబూరావు, నిరంజన్ రెడ్డి, మేడా రఘునాథ్ రెడ్డి, ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, పిల్లి సుభాష్ చంద్రబోస్, పరిమళ్ నత్వానీలు ఉన్నారు. వీరిలో వైవీసుబ్బారెడ్డి జగన్ కు బాబాయి కావడంతో ఆయన బయటకు వెవెళ్లే అవకాశంలేదు. ఆయనకు జగన్ కీలక బాధ్యతలను పార్టీలో అప్పగించే అవకాశాలున్నాయి. ఒక పిల్లి సుభాష్ చంద్రబోస్ జగన్ కు నమ్మకంగా ఉంటున్నారు. నిరంజన్ రెడ్డి, ఆళ్ల అయధ్య రామిరెడ్డి, మేడా రఘునాథరెడ్డి లు తాము పార్టీని వీడేది లేదని చెప్పారు. అయితే వైవీ తప్పించి మిగిలిన ఆరుగురిలో పరిమళ్ నత్వానీ పదవీ కాలం త్వరలోనే పూర్తవుతుంది. దీంతో మిగిలిన ఐదుగురిలో ఒకరిపై తెలుగుదేశం పార్టీ గురిపెట్టింది. వీరిలో ఒకరితో ఇప్పటికే టీడీపీలో టచ్ లోకి వెళ్లినట్లు సమాచారం అందుతుంది. రాజీనామాతో ఖాళీ అయిన స్థానంలో తిరిగి వారికే పదవి ఇస్తామని చెప్పడంతో పాటు వారి కుటుంబంలో ఒకరికి కీలక పదవి ఇస్తామని చెప్పడంతో ఆయన వైసీపీకి రాజీనామా చేయడానికి రెడీ అవుతున్నట్లు సమాచారం. త్వరలోనే దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన వెలువడే అవకాశముంది.

# మూడు మార్గాల్లో సీ ప్లేన్...

కర్నూలు, మే 28, ఏపీలో పర్యాటక రంగానికి పెద్ద పీట వేస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. రాష్ట్రవ్యాప్తంగా సీప్లేన్ సేవలను ప్రారంభించనుంది. దీని ద్వారా పర్యాటకులను ఆకర్షించేందుకు ప్రయత్నాలు చేస్తోంది. మొదటి దశలో అమరావతి, తిరుపతి, గండికోట నుంచి సేవలు మొదలుకానున్నాయి. ఈసీ ప్లేన్ ప్రయాణంతో పర్యాటక రంగానికి ఊతమిచ్చినట్లు అవుతుంది. తక్కువ ఖర్చుతో మారుమూల ప్రాంతాలకు విమాన సౌకర్యం కలగనుంది. ఉద్యోగ ఉపాధి అవకాశాలు సైతం మెరుగుపడే ఛాన్స్ ఉంది. కూటమి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పర్యాటక అభివృద్ధిపై దృష్టి పెట్టింది. ముఖ్యంగా విదేశీ పర్యటకులను ఆకట్టుకునే విధంగా ఏపీలో పర్యాటక పాలసీ తెచ్చేందుకు ప్రయత్నాలు చేసింది. అవి ఇప్పటికే ఒక కొలిక్కి వచ్చినట్లు కనిపిస్తున్నాయి. అందులో భాగంగానే రాష్ట్రంలో త్వరలో సీ ప్లేన్ అందుబాటులోకి తీసుకొచ్చే పనిలో పడింది ఏపీ ప్రభుత్వం.సాధారణంగా విమానాలుగాలిలో ఎగురుతాయి. అయితే ఈ సీ ప్లేన్ లు జలాశయంలో నీటిపై తేలియాడుతూ? ఆపై నింగిలోకి ఎగిరి విహరించేలా ప్లాన్ చేస్తున్నారు. కేంద్ర పౌర విమానయాన సంస్థ దేశవ్యాప్తంగా 56 మార్గాల్లో సీ ప్లేన్ సేవలు అందించేందుకు టెండర్లు పిలిచింది. ఏపీలో 11 ప్రాంతాలను గుర్తించింది. వాటిలో ఎనిమిది ప్రాంతాల నుంచి సేవలు నడిపేందుకు టెక్నో ఫీజుబిలిటీ నివేదిక, డి పి ఆర్ తయారీకి టెండర్లు పిలిచారు. రాష్ట్రంలో మొదటి దశలో మూడు చోట్ల సేవలు ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారు.ఈ తొలి విడతకు సంబంధించి ప్రకాశం బ్యారేజీ, తిరుపతిలోని కళ్యాణి డాం, గండికోట నుంచి సేవలు ప్రారంభించనున్నారు. అమరావతి తో పాటు గండికోట డిపిఆర్ బాధ్యతలను రైట్స్ సంస్థకు అప్పగించారు. తిరుపతి డిపిఆర్ బాధ్యతలను ఫీడ్బ్యాక్ హైవే సంస్థకు అప్పగించారు. ఆసక్తి ఉన్న సంస్థలతో అధికారులు చర్చలు కూడా జరుపుతున్నారు. అయితే మొత్తం 32 మార్గాలలో ఈ సీప్లేన్ రాకపోకలు సాగించేలా ప్రణాళిక రూపొందించారు. మొదటి దశలో చేపట్టే మూడు మార్గాలకు దగ్గర్లో ఎయిర్పోర్టు ఉండడం విశేషం. సిప్లేన్ సేవలు సాధారణ విమాన సర్వీసులతో కలిపి అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోంది. విమాన ఖర్చుల కంటే తక్కువగా టిక్కెట్లు అందుబాటులోకి తేవాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. అయితే ఇప్పటికే ఏపీలో సీ ప్లేన్ సేవలు అందుబాటులోకి వచ్చాయి. గత ఏడాది నవంబర్ 9న విజయవాడలోని పున్నమి ఘాట్ నుంచి శ్రీశైలం వరకు సిప్లేన్ ను ప్రభుత్వం ప్రయోగాత్మకంగా పరిశీలించిన సంగతి తెలిసిందే. ట్రయల్ రన్ లో సీఎం చంద్రబాబు, కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ప్రయాణం చేశారు. అది విజయవంతం కావడంతోనే కొత్తగా మూడు మార్గాల్లో సీ ప్లేన్ సేవలు ప్రారంభించేందుకు నిర్ణయించారు.

## నేడే అంతర్జాతీయ శాంతి పరిరక్షకుల దినోత్సవం

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

ఐక్యరాజ్యసమితి శాంతిభద్రతల 77వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటోంది, ఇది శాశ్వత శాంతికి సంఘర్షణ పరివర్తనతో నలిగిపోయే దేశాలకు సహాయపడే ఒక ప్రత్యేకమైన మరియు డైనమిక్ పరికరం. 1948 లో మొదటి యుఎన్ శాంతి పరిరక్షణ మిషన్ స్థాపించబడినప్పటి నుండి, హింస, ప్రమాదాలు మరియు వ్యాధుల చర్యల ఫలితంగా 3,000 వేలకు పైగా సైనిక, పోలీసులు మరియు పౌర సిబ్బంది శాంతి సేవలో ప్రాణాలు కోల్పోయారు. 1948 నుండి ప్రాణాలు కోల్పోయిన యుఎన్ శాంతిభద్రతలందరికీ గౌరవసూచకంగా యుఎన్ సెక్రటరీ పుష్పగుచ్ఛం ఇవ్వనున్నారు. మే 29 న, అన్ని యుఎన్ కార్యాలయాలు, సభ్య దేశాలు మరియు ప్రభుత్వేతర సంస్థలతో కలిసి, ఓడిపోయిన శాంతిభద్రతలను గౌరవించటానికి కార్యక్రమాలు నిర్వహిస్తారు. శాంతి కొరకు జీవించండి.

# స్పోర్ట్స్ న్యూస్

## పంజాబ్, ఆర్సీబీ, గుజరాత్, ముంబై.. ఐపీఎల్‌లో ఇలా?



ఐపీఎల్ 2025లో లీగ్ రౌండ్‌లో 70 మ్యాచ్‌లు పూర్తయ్యాయి. లీగ్ మ్యాచ్‌ల తర్వాత ప్లేఆఫ్స్‌కు 4 జట్లు నిర్ణయించబడ్డాయి. 58 మ్యాచ్‌ల వరకు ఎవరు ప్లేఆఫ్‌కు చేరుకుంటారని ఖచ్చితంగా చెప్పలేకపోయారు. కానీ దీని తర్వాత మే 18న జరిగిన డబుల్ హెడర్ అన్ని సమీకరణాలను పరిష్కరించిది. ఇప్పుడు క్వాలిఫయర్-1, ఎలిమినేటర్ మ్యాచ్‌లు నిర్ణయించబడ్డాయి. మే 29న జరిగే మొదటి క్వాలిఫయర్‌లో పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉన్న రెండు జట్లు అంటే పంజాబ్ కింగ్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తలపడతాయి.అదే సమయంలో మే 30న జరిగే ఎలిమినేటర్‌లో గుజరాత్ టైటాన్స్ ముంబై ఇండియన్స్‌తో తలపడనుంది. ఈ నాలుగు జట్లు ఇంతకు ముందు ప్లేఆఫ్‌కు చేరుకున్నాయి కానీ ఆర్సీబీ, పంజాబ్ కింగ్స్ ఎప్పుడూ టైటిల్ గెలవలేదు. ఈ రెండు జట్లు తమ మొదటి టైటిల్ కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. ఐపీఎల్‌లో గుజరాత్ టైటాన్స్ 2022లో టైటిల్‌ను గెలుచుకుంది. ముంబై ఐదుసార్లు టైటిల్‌ను గెలుచుకుంది. ఈ జట్లు ఇతంకు ముందు ఎప్పుడు ప్లేఆఫ్స్‌కు చేరుకున్నాయో, లీగ్ రౌండ్‌లో ఏ స్థానంలో ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించాయో తెలుసుకుందాం.పంజాబ్ కింగ్స్ ప్లేఆఫ్స్‌కు చేరుకుంది ఇది మూడో సారి మాత్రమే. అంతకు ముందు ఆ జట్టు 2008, 2014లో ప్లేఆఫ్స్‌కు చేరుకుంది. 2008లో పంజాబ్ జట్టు పాయింట్ల పట్టికలో రెండో స్థానంలో నిలిచింది. 2014లో ఆ జట్టు మొదటి స్థానాన్ని దక్కించుకుంది. అయితే 2008లో పంజాబ్ సెమీ-ఫైనల్స్‌లో చెన్నై సూపర్ కింగ్స్ జట్టు చేతిలో ఓటమిని ఎదుర్కోవలసి వచ్చింది. అదే సమయంలో 2014లో ఫైనల్లో కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో జట్టు ఓటమిని ఎదుర్కోవలసి వచ్చింది. ఇప్పుడు 2025లో పంజాబ్ జట్టు మరోసారి అగ్రస్థానంలో నిలిచి ప్లేఆఫ్స్‌కు చేరుకుంది. ఈ సారి పంజాబ్ కింగ్స్ తన టైటిల్ కరువును అంతం చేసుకోగలదా లేదా అనేది చూడాలి. శ్రేయస్ అయ్యర్ గతంలో కేకేఆర్ జట్టు తరఫున ఆడి టైటిల్ గెలుచుకున్నాడు. శ్రేయస్ అయ్యర్ వరుసగా రెండో ఏడాది టైటిల్ గెలుచుకోవాలని ప్రయత్నిస్తున్నాడు.రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు పదోసారి ప్లేఆఫ్స్‌కు చేరుకుంది. గతంలో ఆ జట్టు 2009, 2010, 2011, 2015, 2016, 2020, 2021, 2022, 2024లలో కూడా ప్లేఆఫ్స్‌కు చేరుకుంది. ఆ జట్టు 2009, 2011, 2016లలో రన్నరప్‌గా నిలిచింది. 2011లో ఆర్సీబీ పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిచింది. 2016లో రెండో స్థానంలో నిలిచింది. 2009, 2015, 2021లో ఆ జట్టు మూడో స్థానంలో నిలిచింది. 2010, 2020, 2022, 2024లలో ఆ జట్టు నాల్గవ స్థానంలో నిలిచి ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించింది. ఇప్పుడు మరోసారి ఆర్సీబీ రెండో స్థానంలో నిలిచింది. కాబట్టి ఆర్సీబీ తమ మునపటి రికార్డును బ్రేక్ చేయాలనుకుంటోంది. ఫైనల్ కు చేరుకోవడంతో పాటు ఎలాగైనా ఈ సారి టైటిల్ ను గెలుచుకోవాలని గట్టి పట్టుదలతో ఉంది.గుజరాత్ టైటాన్స్ జట్టు 2022లో ఉనికిలోకి వచ్చింది. అప్పటి నుంచి నాలుగు సీజన్లలో ఈ జట్టు ప్లేఆఫ్స్‌కు చేరుకున్న తర్వాత స్థిరమైన జట్టుగా నిలిచింది. 2022లో తన తొలి సీజన్‌లోనే ఆ జట్టు ఛాంపియన్‌గా నిలిచింది.

దీని తర్వాత 2023లో కూడా ఆ జట్టు ఫైనల్‌కు చేరుకుంది. కానీ సీఎస్కే చేతిలో ఓటమిని చవిచూడాల్సి వచ్చింది. ఈ రెండు సీజన్లలో గుజరాత్ జట్టు పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉంది. దీని తర్వాత 2024లో గుజరాత్ జట్టు లీగ్ రౌండ్‌లోనే నిష్క్రమించింది. ఆ జట్టు అప్పుడు 8వ స్థానంలో ఉంది. ఈ సారి గుజరాత్ జట్టు మూడో స్థానంలో నిలిచి అర్హత సాధించింది.ఐపీఎల్ చరిత్రలో ముంబై ఇండియన్స్ ఐదు సార్లు ఛాంపియన్‌గా నిలిచింది.2013, 2015, 2017, 2019, 2020 సంవత్సరాల్లో ఐపీఎల్ టైటిల్ గెలుచుకుంది. ఈ ఐదు సీజన్లలో ఆ జట్టు మొదటి రెండు స్థానాల్లో నిలిచింది. ఇప్పటివరకు ఆ జట్టు మూడవ లేదా నాల్గవ స్థానంలో నిలిచి టైటిల్ గెలవలేదు. ఈ సారి ఆ ప్రకటన తప్పు అని నిరూపించడానికి జట్టు ప్రయత్నిస్తోంది. ముంబై జట్టు మొత్తం 11 సార్లు ప్లేఆఫ్స్‌కు చేరుకుంది. అయితే ఈ సీజన్లన్నింటిలోనూ ఆ జట్టు మూడు లేదా నాల్గవ స్థానంలో నిలిచింది. ఫైనల్‌కు చేరుకోలేకపోయింది. హార్దిక్ కెప్టెన్సీలో ముంబై జట్టు ఆరోసారి ఛాంపియన్‌గా నిలిచింది.

## ఆర్సీబీకి అదిరిపోయే గుడ్ న్యూస్.. టెన్షన్‌లో పంజాబ్ కింగ్స్!

ఐపీఎల్ 2025 మొదటి క్వాలిఫయర్ వంటి హై-వోల్టేజ్ మ్యాచ్‌కు ముందు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుకు ఒక శుభవార్త లభించింది. ఆర్సీబీ స్టార్ బౌలర్ జోష్ హేజిల్‌వుడ్ క్వాలిఫయర్-1లో బరిలోకి దిగనున్నాడు. ఈ క్రమంలో ఆర్సీబీ జట్టుకు మరింత బలం చేకూరనుంది. ఆర్సీబీ బ్యాటింగ్ కోచ్, మెంటర్ దినేష్ కార్తీక్ ఆస్ట్రేలియన్ ఫాస్ట్ బౌలర్ జోష్ హేజిల్‌వుడ్ క్వాలిఫయర్-1లో జట్టు తరఫున బరిలోకి దిగుతారని ధ్రువీకరించారు. ఐపీఎల్ 2025 మొదటి క్వాలిఫయర్ మ్యాచ్ మే 29న చండీగఢ్‌లోని ముల్లాన్‌పూర్‌లో జరగనుంది. ఇక్కడ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు పంజాబ్ కింగ్స్ జట్టుతో తలపడుతుంది. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టు నేరుగా ఫైనల్‌కు చేరుకుంటుంది. ఈ క్రమంలో ఈ మ్యాచ్ చాలా కీలకంగా మారింది.ఆస్ట్రేలియన్ ఫాస్ట్ బౌలర్ జోష్ హేజిల్‌వుడ్ ఈ సీజన్‌లో కొన్ని మ్యాచ్‌లు మాత్రమే ఆడాడు. కానీ హేజిల్‌వుడ్ బౌలింగ్ చేసినప్పుడు ప్రత్యర్థి బ్యాటర్లను ముప్పుతిప్పలు పెట్టాడు. పవర్ ప్లేలో హేజిల్‌వుడ్ ఖచ్చితమైన లైన్ అండ్ లెంత్, డెత్ ఓవర్లలో నియంత్రణ అతడిని ఇతర బౌలర్ల కంటే భిన్నంగా చూపిస్తాయి.



దీనితో పాటు జోష్ హేజిల్‌వడ్ కు పెద్ద మ్యాచ్‌లలో చాలా అనుభవం కూడా ఉంది. ఈ నేపథ్యంలో జోష్ హేజిల్‌వుడ్ జట్టులోకి తిరిగిరావడం ఆర్సీబీకి చాలా ప్లస్ పాయింట్‌గా నిరూపించబడుతుంది.ఈ సీజన్‌లో ఆర్సీబీ తరఫున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా హేజిల్‌వుడ్ 18 వికెట్లు మాత్రమే తీసుకున్నాడు. అయినప్పటికీ హేజిల్‌వుడ్ కేవలం 10 మ్యాచ్‌లు మాత్రమే ఆడాడు. ఏప్రిల్ 27 నుంచి హేజిల్‌వుడ్ ఏ మ్యాచ్ ఆడలేదు. భారత్- పాకిస్థాన్ దేశాల మధ్య ఉద్రిక్తతల కారణంగా ఐపీఎల్ తాత్కాలికంగా రద్దు చేయబడిన సమయంలో ఆస్ట్రేలియాకు తిరిగి వెళ్లాడు. కానీ ఇప్పుడు హేజిల్‌వుడ్ తిరిగి రావడానికి సిద్ధంగా ఉన్నాడు. దక్షిణాఫ్రికాతో జరిగే ప్రపంచ టెస్ట్ ఛాంపియన్ షిప్(చిఅ) ఫైనల్‌కు ఆస్ట్రేలియా సన్నాహాల్లో భాగంగా హేజిల్‌వుడ్ బ్రిస్బేన్ లో శిక్షణ పొందుతున్నాడు. అక్కడ హేజిల్‌వుడ్ ఫిట్‌గా ఉన్న తర్వాత ఇండియాకు రావాలని నిర్ణయించుకున్నాడు.

## ఐపిఎల్ లో కోహ్లీ మూడు అరుదైన రికార్డులు



ఇండియన్ ప్రిమియర్ లీగ్(ఐపిఎల్)లో విరాట్ కోహ్లీ పలు రికార్డులు నెలకొల్పాడు. నిన్న లక్నో సూపర్ జాయింట్స్ జట్టుతో జరిగిన మ్యాచ్ లో రాయల్ ఛాలెంజర్ బెంగళూరు బ్యాటర్ విరాట్ కోహ్లీ అర్ధశతకంతో చెలరేగాడు. ఈ క్రమంలో మూడు అరుదైన ఘనతలు సాధించాడు. టీ20ల్లో

బెంగళూరు తరఫున 9 వేల పరుగుల మైలు రాయిని చేరుకున్న తొలి బ్యాటర్‌గా కోహ్లీ నిలిచాడు. అలాగే, ఐపిఎల్ లో ఆరసార్లు 600 పరుగులు చేసిన ఏకైక క్రికెట్ గా, ఐపిఎల్ చరిత్రలో అత్యధిక హాఫ్‌సెంచరీలు బాదిన బ్యాటర్‌గా కోహ్లీ రికార్డు సృష్టించాడు. ఈ క్రమంలో డేవిడ్ వార్నర్‌ను రికార్డును బ్రేక్ చేస్తాడు. ఇప్పటివరకు ఐపిఎల్ లో అత్యధిక అర్ధశతకాలు చేసిన ప్లేయర్ గా ఉన్నాడు.ఇక, మ్యాచ్ విషయానికి వస్తే.. నిన్న జరిగిన మ్యాచ్ లో లక్నోపై 6 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన లక్నో 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 227 పరుగులు చేసింది. అనంతరం భారీ లక్ష్యంతో? బరిలోకి దిగిన బెంగళూరు 18.4 ఓవర్లలనే నాలుగు వికెట్లు కోల్పోయి 230 పరుగులు చేసి గ్రాండ్ విక్టరీ కొట్టింది.

## సెంచరీ హీరో పంత్‌కు జరిమానా.. 30 లక్షల ఫైన్




లక్నో: లక్నో సూపర్ గెయింట్స్ కెప్టెన్ రిషబ్ పంత్‌కు .. 30 లక్షల జరిమానా విధించారు. ఐపీఎల్‌లో ఆర్సీబీతో జరిగిన మ్యాచ్‌లో లక్నో జట్టు స్లో ఓవర్ రేట్‌తో బౌలింగ్ చేసింది. ఈ నేపథ్యంలో లక్నో జట్టుకు ఫైన్ వేశారు. అయితే లక్నో ప్లేయర్లకు కూడా 12 లక్షల జరిమానా విధించారు. దీంట్లో ఇంపాక్ట్ ప్లేయర్ కూడా ఉన్నాడు. ఈ సీజన్‌లో ప్రవర్తనా నియమావళిని మూడోసారి లక్నో జట్టు ఉల్లంఘించినట్లు ఐపీఎల్ తన ప్రకటనలో తెలిపింది. అందుకోసమే పంత్‌కు 30 లక్షలు ఫైన్ వేసినట్లు చెప్పింది. లక్నో జట్టులోని మిగితా ఆటగాళ్లకు 12 లక్షలు లేదా 50 శాతం ఫీజులో కోత విధించనున్నారు.హై స్కోరింగ్ గేమ్‌లో ఆర్సీబీ జట్టు ఆరు వికెట్ల తేడాతో లక్నోపై విజయం సాధించింది. రిషబ్ పంత్ సెంచరీ చేసినా తమ జట్టుకు విక్టరీని అందించలేకపోయాడు. ఈ మ్యాచ్‌లో అతను 61 బంతుల్లో 118 రన్స్ చేసి నాటౌట్‌గా నిలిచాడు. ఆర్సీబీ ఈ గెలుపుతో క్వాలిఫయర్ 1కు వెళ్లింది. గురువారం చండీఘడ్‌లో ఆ జట్టు పంజాబ్ కింగ్స్‌తో ఆడనున్నది.

## సెంచరీ సంబరం.. గాలిలో పల్టీ కొట్టిన రిషబ్ పంత్..



లక్నో: ఆర్సీబీతో జరిగిన ఐపీఎల్ ఆఖరి లీగ్ మ్యాచ్‌లో లక్నో బ్యాటర్ రిషబ్ పంత్ సెంచరీతో చెలరేగాడు. కేవలం 54 బంతుల్లో అతను సెంచరీ పూర్తి చేశాడు. ఈసారి ఐపీఎల్‌లో పెద్దగా ఫామ్‌లో లేని పంత్.. లీగ్ చివరి మ్యాచ్‌లో మాత్రం తన స్ట్రోక్ ప్లేతో అలరించాడు. సెంచరీ పూర్తి అవ్వగానే బ్యాట్‌ను, హెల్మెట్‌ను పక్కన పడేసి.. గాలిలో పల్టీ కొట్టాడు పంత్. జిమ్నాస్ట్ తరహాలో గాలిలో ఎగిరి తన ఆనందాన్ని వ్యక్తం చేశాడు. నిజానికి ఈ సీజన్ ఐపీఎల్‌లో పంత్ తన బ్యాటింగ్ పవర్ చూపించలేకపోయాడు. ఎట్టకేలకు లాస్ట్ మ్యాచ్‌లో సెంచరీపంత్ సెంచరీ చేసినా ఆ జట్టుకు విజయం దక్కలేదు. ఆ మ్యాచ్‌లో బెంగుళూరు ఆరు వికెట్ల తేడాతో నెగ్గింది. మొదట బ్యాటింగ్ చేసిన లక్నోకు.. రిషభ్ పంత్ (61 బంతుల్లో 118 నాటౌట్, 11 ఫోర్లు, 8 సిక్సర్లు) అజేయ శతకంతో చెలరేగగా మిచెల్ మార్ష్ (37 బంతుల్లో 67, 4 ఫోర్లు, 5 సిక్సర్లు) రాణించడంతో ఆ జట్టు 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 227 పరుగుల భారీ స్కోరు సాధించింది. భారీ టార్గెట్‌తో బరిలోకి దిగిన ఆర్సీబీ.. మరో 8 బంతులు ఉండగానే లక్ష్యాన్ని అందుకున్నది. జితేశ్ శర్మ మెరుపు బ్యాటింగ్‌తో ఆర్సీబీ ఖాతాలో విక్టరీ పడింది. జితేశ్ 85 నాటౌట్, కోహ్లీ 54 రన్స్ చేశారు.

## లక్నో చెత్త రికార్డు.. అలా చేసిన తొలి జట్టుగా!

ఐపీఎల్ 2025 చివరి లీగ్ మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్ జట్టు ఆర్సీబీ చేతిలో 6 వికెట్ల తేడాతో పరాజయం పాలైంది. 227 పరుగులు చేసినప్పటికీ రిషబ్ పంత్ కెప్టెన్సీలోని లక్నో జట్టు ఈ దారుణమైన ఓటమిని చవిచూసింది. ఈ క్రమంలో లక్నో జట్టు బౌలింగ్ ఎంత దారుణంగా ఉందో ఊహించుకోవచ్చు. ఐపీఎల్ చరిత్రలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఇంత పెద్ద లక్ష్యాన్ని ఛేదించడం ఇదే తొలిసారి. అదే సమయంలో ఈ మ్యాచ్‌లో ఓటమి తర్వాత ఐపీఎల్‌లో లక్నో సూపర్ జెయింట్స్ జట్టు పేరు మీద చెత్త రికార్డు నమోదైంది.ఈ మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్ ముందుగా బ్యాటింగ్ చేసి 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 227 పరుగులు చేసింది. ఈ మ్యాచ్ లో రిషబ్ పంత్ 118 పరుగులతో అజేయంగా నిలిచాడు. అయినప్పటికీ లక్నో సూపర్ జెయింట్స్ బౌలర్లు ఈ భారీ లక్ష్యాన్ని కాపాడుకోలేకపోయారు. ఆర్సీబీ 18.4 ఓవర్లలోనే ఈ భారీ లక్ష్యాన్ని ఛేదించింది. ఈ మ్యాచ్‌లో గెలిచి ఆర్సీబీ క్వాలిఫయర్-1కి చేరుకుంది. అదే సమయంలో ఈ సీజన్‌లో లక్నో సూపర్ జెయింట్స్ మూడు సార్లు 200 కంటే ఎక్కువ స్కోరు చేసింది. ఆ మూడు సార్లు కూడా లక్నో జట్టు ఓటమిని ఎదుర్కోవలసి వచ్చింది. ఇప్పుడు ఐపీఎల్ చరిత్రలో మూడు సార్లు 200 కంటే ఎక్కువ స్కోరు చేసిన తర్వాత కూడా ఓడిపోయిన మొదటి జట్టుగా లక్నో సూపర్ జెయింట్స్ నిలిచింది.అందుకే ఈ మ్యాచ్‌లో ఓడిపోయాం: హార్దిక్ పాండ్యా “అందుకే ఈ మ్యాచ్‌లో ఓడిపోయాం: హార్దిక్ పాండ్యా “ఈ సీజన్ లో ముందుగా



మార్చి 24న ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుపై లక్నో 209 పరుగులు చేసింది. కానీ లక్నో జట్టు ఆ లక్ష్యాన్ని కాపాడుకోలేకపోయింది. ఢిల్లీ ఆ మ్యాచ్‌లో విజయం సాధించింది. దీని తర్వాత రెండోసారి లక్నో సూపర్ జెయింట్స్ సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుపై 205 పరుగులు చేసింది. అప్పుడు కూడా రిషబ్ పంత్ జట్టు ఓటమిని ఎదుర్కోవలసి వచ్చింది. అయితే తాజాగా ఆర్సీబీపై 227 పరుగులు చేసిన తర్వాత కూడా లక్నో జట్టు ఓటమిని ఎదుర్కోవలసి వచ్చింది.ఈ మ్యాచ్ లో అద్భుతంగా బ్యాటింగ్ చేసిన కెప్టెన్ రిషబ్ పంత్ తన ఐపీఎల్ కెరీర్‌లో రెండో సెంచరీని సాధించాడు. ఐపీఎల్‌లో ఈ అద్భుతమైన సెంచరీని రిషబ్ పంత్ ఏడేళ్ల తర్వాత చేశాడు. గతంలో ఢిల్లీ క్యాపిటల్స్ తరఫున ఆడుతున్నప్పుడు రిషబ్ పంత్ సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుపై సెంచరీ చేశాడు. ఆర్సీబీపై 61 బంతుల్లో 118 పరుగులు చేసి రిషబ్ పంత్ అజేయంగా నిలిచాడు. ఇందులో 11 ఫోర్లు, 8 సిక్సర్లు రిషబ్ పంత్ బ్యాట్ నుంచి వచ్చాయి.

# ఈ 8 రకాల పానీయాలలో ఏ ఒక్కటి తాగినా మీకు గాఢంగా నిద్రపడుతుంది



మనలో చాలా మంది నిద్ర లేమితో బాధపడుతున్నారు. ఒక వ్యక్తికి తగినంత నిద్ర రాకపోతే, అది అనేక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. దీనికి ప్రధాన కారణం పేలవమైన జీవనశైలి మరియు ఒత్తిడి.మీరు నిద్ర సమస్యతో బాధపడుతూ, దానిని గమనించకుండా వదిలేస్తే, అది పెద్ద పరిణామాలను కలిగిస్తుంది. కాబట్టి మీకు నిద్రించడానికి ఇబ్బంది ఉంటే, దాన్ని పరిష్కరించడానికి ప్రయత్నించండి.నిద్ర ప్రాముఖ్యతను వైద్యులు మరియు ఆరోగ్య నిపుణులు మనకు నొక్కి చెబుతున్నా, చాలా తరచుగా మనం దానిపై రాజీ పడటం లేదు. అర్ధరాత్రి వరకు టీవీ చూడటం, మొబైల్ వాడటం, ఒత్తిడి, పని లేదా నిద్ర పట్టకపోవడం ఇలా అనేక కారణాల వల్ల చాలా మంది నిద్రలేమి సమస్యతో బాధపడుతుంటారు.రాత్రి సమయంలో మంచి నిద్ర పొందడానికి మీకు సహాయపడే కొన్ని పానీయాలు ఇక్కడ ఉన్నాయి. అదృష్టం కొద్దీ ఈ పానీయాలను సాధారణ పదార్థాలతో నిద్రకు సహాయపడే పానీయాలను తయారు చేయవచ్చు. కాబట్టి మీరు రాత్రి సమయంలో నిద్ర పట్టనప్పుడు ఈ పానియాల్లో ఏ ఒక్కదానిని త్రాగినా చాలు మీకు బాగా గాఢంగా నిద్ర పడుతుంది.వెచ్చని పాలువెచ్చని పాలునిద్రించడానికి ముందు గోరువెచ్చని పాలు త్రాగడం పురాతకాలం నుండి వస్తున్న సంప్రదాయం. ఇది మంచి నిద్రను పొందడానికి సహాజమైన నివారణగా పనిచేస్తుంది. పాలలో ఉండే ట్రిప్టోఫాన్ అని పిలువబడే అమైనో ఆమ్లాన్ని కలిగి ఉంటుంది, పాలను త్రాగినప్పుడు ఇది మెలటోనిన్ అనే హార్మోన్‌గా మార్చబడుతుంది, ఇది మీ సహజ నిద్ర స్థితిని నియంత్రించడంలో సహాయపడుతుంది. ఒత్తిడి మరియు నిద్రలేమి వంటి నిద్ర రుగ్మతలను ఎదుర్కోవడం ద్వారా మెలటోనిన్ నిద్రను ప్రోత్సహిస్తుంది. పాలు వెచ్చగా ఉండటానికి కారణం అది గొంతు మరియు శరీరంలోని మిగిలిన భాగాలకు ఓదార్పునిస్తుంది.చమోమిలే టీచమోమిలే టీంటను తగ్గించడం మరియు చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరచడం వంటి ఆరోగ్య ప్రయోజనాల గురించి గొప్పగా చెప్పుకోవడమే కాకుండా, చమోమిలే టీ నిద్ర నాణ్యతను మెరుగుపరుస్తుంది. రోజూ చమోమిలే టీ తాగే వారు నిద్ర లోపం శారీరక లక్షణాలు గణనీయంగా మెరుగుపడ్డాయని అధ్యయనాలు చెబుతున్నాయి. ప్లస్ పాయింట్ ఏమిటంటే, చాలా టీల మాదిరిగా కాకుండా, చమోమిలే టీ కెఫిన్ లేకుండా ఉంటుంది, ఇది ప్రశాంతమైన మరియు మరింత ఓదార్పు పానీయంగా మారుతుంది.కొబ్బరి నీళ్ళుకొబ్బరి నీళ్ళుకొబ్బరి నీరు మెగ్నీషియం మరియు పొటాషియం, కండరాలను సడలించే రెండు ఖనిజాలతో నిండి ఉంది. ఇది శరీరాన్ని శాంతపరచడంలో సహాయపడుతుంది మరియు సులభంగా మరియు సౌకర్యవంతమైన నిద్రను అనుమతిస్తుంది. అంతేకాక, కొబ్బరి నీటిలో విటమిన్ బి ఉంటుంది, ఇది ఒత్తిడి స్థాయిలను తగ్గిస్తుంది.పుదీనా టీ


టీపిప్పరమింట్ టీలో ఉన్న మెంతోల్ యాంటిస్పాస్మోడిక్ స్వభావం శారీరక లేదా మానసిక ఒత్తిడికి గురైనప్పుడు మీ కండరాలు విశ్రాంతి తీసుకోవడానికి సహాయపడుతుంది. దీని యాంటీ బాక్టీరియల్ లక్షణాలు జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి, ఇది రాత్రిపూట నిద్రకు ఆటంకం కలిగించే గౌట్ అసౌకర్యాన్ని తగ్గిస్తుంది. పొటాషియం మరియు విటమిన్ బి లు కూడా ఒత్తిడిని తగ్గించడానికి మరియు కండరాలను సడలించడానికి కూడా





సహాయపడతాయి మరియు మంచి పిప్పరమింట్ యొక్క గొప్ప గుణం ఏంటంటే, ఇందులో కెఫిన్ ఉండదు.పాలు మరియు పసుపుపాలు మరియు పసుపుపసుపులో కర్కుమిన్ అనే సమ్మేళనం ఉంది, ఇది నిద్ర లేమికి కారణాలయ్యే ఆందోళన మరియు నిరాశ వంటివి తగ్గిస్తుంది. పసుపులోని కుర్కుమిన్స్ పాలలో ఉన్న ట్రిప్టోఫాన్తో కలిసి శరీరం విశ్రాంతిగా నిద్రించడానికి -తిరిగి నిద్రలేచే విధంగా పనిచేస్తుంది, ఈ పానీయం రాత్రి మంచి నిద్ర పొందడానికి మరియు సౌకర్యంగా నిద్రపోవడానికి గొప్ప మార్గం.చెర్రీ జ్యూస్‌చెర్రీ జ్యూస్‌మీరు ఈ చెర్రీ రసాన్ని ఉదయం మరియు రాత్రి టంబ్లర్‌తో తాగితే, చెర్రీలోని అదనపు మెలటోనిన్ నిద్ర లేమి చక్రాన్ని రివర్స్ చేస్తుంది. చెర్రీస్ లో ఉండే ట్రిప్టోఫాన్ మరియు మెలటోనిన్లు పుష్కలంగా ఉండటం వల్ల రాత్రి నిద్రించడానికి ముందు ఒక గ్లాస్ చెర్రీ జ్యూస్ త్రాగాలి. ఇది మీ నిద్ర నాణ్యతను మెరుగుపరుస్తుంది. ఇది చాలా రకాల్లో వస్తుంది, కాని టార్ట్ రకం మెలటోనిన్ అత్యధిక మొత్తంలో ప్యాక్ చేస్తుంది, కాబట్టి ఆ చెర్రీలను కొనడానికి ప్రయత్నించండి. చెర్రీస్ కాలానుగుణమైనవి, కాబట్టి దాని స్వింగ్‌లో ఉన్నప్పుడు దాని నిద్రను ప్రేరేపించే లక్షణాలను ఉపయోగించుకోవడానికి ప్రయత్నించండి.బనానా స్మూతీబనానా స్మూతీఅరటిపండ్లు రోజులో ఏ సమయంలోనైనా మంచి చిరుతిండిగా తీసుకోవచ్చు మరియు నిద్రించడానికి ముందు స్మూతీలా తయారుచేసి తాగడం వల్ల చాలా హాయిగా నిద్రపడుతుంది. అరటి పండులో మెగ్నీషియం మరియు పొటాషియంలు అధికంగా ఉన్నాయి. ఇవి కండరాల సడలింపు కు సహాయపడుతాయి. దాంతో మీరు ప్రశాంతంగా నిద్రపోతారు. అమైనో ఆమ్లం ట్రిప్టోఫాన్ మరియు మెలటోనిన్ కూడా ఉన్నాయి, ఈ రెండూ నిద్ర నియంత్రణను ప్రోత్సహిస్తాయి.బాదం పాలుబాదం పాలుబాదం పాలను మొత్తం బాదంపప్పుతో తయారు చేస్తారు, ఈ పాలు అధిక పోషకాలతో నిండి ఉంటుంది, ఇవి ఆరోగ్య ప్రయోజనాలను సమృద్ధిగా అందిస్తాయి. ప్రయోజనాలలో ఒకటి మంచి నిద్రకు సహాయపడుతుంది, ఇది ట్రిప్టోఫాన్, మెగ్నీషియం మరియు మెలటోనిన్ కలయిక ఫలితం, ఇవన్నీ శరీరాన్ని విశ్రాంతి తీసుకోవడానికి మరియు నిద్రను ప్రోత్సహిచడానికి సహాయపడుతాయి. కేవలం ఒక కప్పు బాదం పాలలో 17 గ్రాముల మెగ్నీషియం ఉంటుంది, ఇది నిద్రలేమికి చికిత్స చేయడానికి చాలా శక్తివంతమైనది, దీన్ని నిద్రలేమికి నివారణగా ఉపయోగించబడుతుంది.


# బరువు తగ్గడానికి ప్రయత్నిస్తున్నవారు పగటిపూట ఎంత అన్నం మరియు ఎన్ని చపాతీలు తీసుకోవాలి?



భారతీయ ఆహారంలో బియ్యం మరియు గోధుమలు రెండూ ముఖ్యమైన మరియు సమగ్ర పాత్రను కలిగి ఉన్న ఆహార పదార్థాలు, ఇవి లేకుండా భారతీయ ఆహారం అసంపూర్ణం కాదు! కానీ బరువు తగ్గే విషయానికి వస్తే, మొదట ఈ రెండు ఆహారాలపైనే కన్ను పడుతుంది. ఈ రెండూ కార్బోహైడ్రేట్లతో నిండి ఉన్నందున, మీరు బరువు తగ్గడానికి కార్బోహైడ్రేట్లను తగ్గించాలి. భారతీయ వంటకాల్లో మనం నిత్యం తీసుకునే ఆహారాల్లో కార్బోహైడ్రేట్లు అధికంగా ఉన్నాయని, ప్రోటీన్ తక్కువగా ఉందని దక్షిణ ముంబైలోని డైటరీ కన్సల్టెంట్ నీతి దేశాయ్ వివరించారు.బరువు తగ్గడానికి, మీరు ప్రోటీన్ ఎక్కువగా తీసుకోవాలి మరియు కార్బోహైడ్రేట్లను తగ్గించాలి. అందువల్ల, తక్కువ కార్బోహైడ్రేట్లతో కూడిన ఆహారం బరువు తగ్గడానికి అనువైనది మరియు అనివార్యంగా ఈ రెండు ఆహారాల ద్వారా నియంత్రించబడాలి. అందుకని, బరువు తగ్గడానికి ప్రయత్నిస్తున్న వారికి వారి ఆహారంలో ఎంత పదార్థాలు ఉన్నాయో తెలుసుకోవాలి.రొట్టెలోని పోషకాల వివరాలురొట్టెలోని పోషకాల వివరాలురోటీ లేదా చపాతీ వీటిలో ఉన్న కార్బోహైడ్రేట్లు అన్నీ తెలుసుకోవలసిన అవసరం లేదు. వీటిలో కొద్ది మొత్తంలో ప్రోటీన్ మరియు కరగని ఫైబర్ కూడా ఉంటాయి. ఇవి మన ఆరోగ్యానికి కూడా చాలా అవసరం. సుమారు ఆరు అంగుళాల వెడల్పు గల చపాతిలో పదిహేను గ్రాముల కార్బోహైడ్రేట్లు, మూడు గ్రాముల ప్రోటీన్, 0.4 గ్రాముల కొవ్వు మరియు డెబ్బై ఒకటి కేలరీలు ఉన్నాయి.

అన్నంలో పోషకాల వివరాలుఅన్నంలో పోషకాల వివరాలు1/3 ప్రమాణం అన్నంలో నభై కేలరీలు, ఒక గ్రాము ప్రోటీన్, ?.1 గ్రాముల కొవ్వు మరియు పద్దెనిమిది గ్రాముల కార్బోహైడ్రేట్లను కలిగి ఉంటుంది.బియ్యం మరియు గోధుమలు, ఏది మంచిది?బియ్యం మరియు గోధుమలు, ఏది మంచిది? ఈ ప్రశ్న ఉత్తర మరియు దక్షిణ భారతీయుల నుండి భిన్న సమాధానం ఉంటుంది. రెండింటిలో నీటిలో కరిగే ఫోలేట్ విటమిన్ బి ఉంటుంది. మన కణాల ఆఔం మరియు కొత్త కణాల పెరుగుదల మరియు అభివృద్ధికి ఈ ఫోలేట్ అత్యవసరం ఉంటుంది. ఈ రెండింటిలో సరిసమాన మోతాదులో ఐరన్ ఉంటుంది. కానీ బియ్యం గోధుమ కన్నా తక్కువ సల్ఫర్ మరియు మెగ్నీషియం కలిగి ఉంటుంది. ఈ సల్ఫర్ మన మూత్రపిండాల పనితీరుకు మరియు కణాల మరమ్మత్తుకు అవసరం. రక్త కణాల పెరుగుదలకు ఇనుము అవసరం మరియు రక్తపోటు మరియు చక్కెర స్థాయిలను సమతుల్యం చేయడానికి మెగ్నీషియం అవసరం అవుతుంది.ఆహార నిపుణుల అభిప్రాయం ప్రకారంఆహార నిపుణుల అభిప్రాయం ప్రకారంమీరు రెండింటిలో ఒకదాన్ని మాత్రమే ఎంచుకోవలసి వస్తే, చపాతిని ఎంచుకోండి. "ఒక వేళ నాకు ఈ పరిస్థితి ఎదురైతే, నేను చపాతీనే ఎన్నుకుంటాను. ఇందులో గ్లూటెన్ లేని గోధుమలు లభిస్తుంది. ఈరోజుల్లో ప్రజలు ఎక్కువగా బియ్యం వైపు మొగ్గు





చూపుతున్నారు. అయితే వాస్తవానికి, మనకు లభించే బియ్యం పాలిష్ చేసిన బియ్యం, ఇందులో తక్కువ పోషకాలు మరియు ఎక్కువ పిండి పదార్థాలు ఉన్నాయి, ఇది చక్కెరతో సమానంగా ఉంటుంది. అందుకోసం బియ్యంను ఎంచుకొనే వారు బియ్యం మితంగా ఉండాలని ''అని ఆయన వివరించారు.మీరు బరువు తగ్గడానికి రోజుకు ఎన్ని కార్బోహైడ్రేట్లు అవసరం?మీరు బరువు తగ్గడానికి రోజుకు ఎన్ని కార్బోహైడ్రేట్లు అవసరం?ఆహార మార్గదర్శకాల ప్రకారం, ఆరోగ్యకరమైన వ్యక్తులు వినియోగించే కేలరీల మొత్తంలో కార్బోహైడ్రేట్లు 45 నుండి 65 షేడ్స్ మధ్య అందిస్తాయి. మీ ఆహారం సుమారు 2000 కేలరీలను అందిస్తుంటే, 225 నుండి 325 గ్రాముల కార్బోహైడ్రేట్లను పరిగణించండి. మీరు త్వరగా బరువు తగ్గాలంటే, రోజుకు 50 నుండి 150 గ్రాముల కార్బోహైడ్రేట్లను మాత్రమే తినాలని లక్ష్యంగా పెట్టుకోండి.ఈ లెక్క ప్రకారం రోజుకు ఎన్ని చపాతీలు మరియు అన్నం తినాలి?ఈ లెక్క ప్రకారం రోజుకు ఎన్ని చపాతీలు మరియు అన్నం తినాలి?మీరు ఒక ప్లేట్ నిండుగా అన్నం తింటే మీకు 440 కేలరీలు లభిస్తాయి. అంటే దీని అర్థం బరువు తగ్గడానికి అవసరమైన స్థాయి కంటే తక్కువగా ఉంటుంది మరియు బరువు పెరుగుటను నియంత్రించడం సాధించవచ్చు. "మీ మధ్యాహ్న భోజనంలో మీకు రెండు చపాతీ మరియు అర కప్పు అన్నం ఉంటే చాలు, మిగిలిన వాటిని పచ్చి కూరగాయలతో కలిపి తినాలి. రోజు ఈ సమయంలో ఎక్కువగా తినకండి. రాత్రి ఆహా౦లో కొద్ది మొత్తంలో నెయ్యి లేదా నూ నెలో కాల్చిన పరోటా మరియు కొద్దిగా త ాలింపు తినండి చాలు.ప్రత్యావ న్నాయ ఎంపికప్రత్యామ్నాయ ఎంపికమీ భోజనంలో చపాతీ మరియు అన్నం మొత్తాన్ని పరిమితం చేసినప్పటికీ, వీటి నుండి లభించే ఉత్తమ ప్రమాణంలో కార్బోహైడ్రేట్లను మీరు పూర్తిగా విస్మరించలేరు. అందువల్ల, సాధారణ గోధుమపిండితో తయారుచేసిన చపాతీలకు బదులుగా అధిక ఫైబర్ ఉన్న పిండితో తయారైన చపాతీలను తీసుకోవచ్చు. ఉదాహరణకు రాగులు, మెత్తని మొక్కజొన్న మరియు బీన్ వంటివి మంచి ప్రత్యామా న్యాయాలుగా ఉన్నాయి. "ఈ ఆహారాలలో చాలా తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంది మరియ్ు కరగని ఫైబర్ కంటెంట్ కలిగి వుంటాయి, ఇవి బియ్యం మరియు గోధుమల కన్నా ముఖ్యమైనవి. ఈ ఆహారాలు జీర్ణం కావడానికి మరియు రక్తంలో చక్కెర స్థాయిలను త్కువగా ఉంచడానికి ఎక్కువ సమయం తీసుకుంటాయి మరియు పొట్ట నిండిన భావన కలుగుతుంది దాంతో ఇతర ఆహారాల జోలికి వెళ్ళకుండా తట్టుకోగలుగుతారు.

# ప్రతి రోజూ ఉదయం రెండు ఉడికించిన గుడ్లు తింటే బరువు తగ్గొచ్చంట!!



బరువు తగ్గడానికి ప్రయత్నిస్తున్న వారికి ఇక్కడ ఒక శుభవార్త ఉంది. ఇప్పుడు బరువు తగ్గడం అల్పాహారం ఎంపికకు మారినంత సులభం. అల్పాహారంలో గుడ్లు తినే వారు చాలా చురుకుగా ఉంటారని మరియు రోజంతా బరువు తగ్గడానికి సహాయపడుతుందని పరిశోధనలు చెబుతున్నాయి, ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ ఓబేసిటి ఈ విషయాలను నివేదించింది. ఈ అధ్యయనం ప్రకారం వరుసగా ఐదు రోజులు ఉదయం అల్పాహారంలో రెండు గుడ్లు చొప్పున తిన్న వ్యక్తులు వెన్నరాసిన బన్ తినేవారి కంటే 65% బరువు తగ్గే అవకాశం ఉన్నట్లు కనుగొన్నారు.నేషనల్ సెంటర్ ఫర్ బయోటెక్నాలజీ ఇన్ఫర్మేషన్ (ఎన్‌సిబిఐ)అనే సంస్థ నిర్వహించిన మరో అధ్యయనంలో ఇదే ఫలితాలు వచ్చాయని తేలింది. ఈ పరిశోధనలో పాల్గొన్న వారు ఉదయం అల్పాహారంలో గుడ్డు తిన్న వారు , మధ్యాహ్నం మరియు రాత్రి భోజనంలో ఎక్కువ క్యాలరీలున్న ఆహారాన్ని తీసుకోవడం తగ్గించారని గుర్తించబడినది. ఆహారంలో కేలరీలు తక్కువగా ఉండటం వల్ల, బరువు తగ్గే ప్రమాణం సులభంగా పెరుగుతుంది. వాస్తవానికి, గుడ్డును అల్పాహారంగా తిన్న వారు వచ్చే ముప్పై ఆరు గంటలు అధిక కేలరీలున్న ఆహారాన్ని తీసుకోవడం తగ్గించారని గమనించబడింది.ఇంతకూ అల్పాహారంలో గుడ్లు ఎందుకు? దీనికి కొన్ని కారణాలు ఉన్నాయిఇంతకూ అల్పాహారంలో గుడ్లు ఎందుకు? దీనికి కొన్ని కారణాలు ఉన్నాయిసంతృప్తికరమైన ఆహారాల జాబితాలో గుడ్డు అధిక స్థానంలో ఉంది. ఈ ఆహారాలు తీసుకున్న తర్వాత రోజంతా పొట్ట నిండిన అనుభూతిని మీరు చెందుతారని దీని అర్థం. గుడ్లలో అతి తక్కువ






క్యాలరీలు మరియు తక్కువ కొవ్వు మరియు ఎక్కువ శాతంలో ప్రోటీన్ ఉంటుంది. అంటే సుమారు ఆరు గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. జతకు సుమారు తొమ్మిది రకాల ముఖ్యమైన అమైనో ఆమ్లాలు, అలాగే ఇనుము, సల్ఫర్, సెలీనియం, విటమిన్ ఎ, సి మరియు బి 12 వంటి ముఖ్యమైన పోషకాలు ఉత్తమ ప్రమాణంలో ఉన్నాయి.

ఇది చాలా ఆరోగ్యకరమైన ఆహారఇది చాలా ఆరోగ్యకరమైన ఆహారంఇది చాలా ఆరోగ్యకరమైన ఆహారం మరియు ఇది ప్రపంచంలో అత్యంత సమృద్ధిగా, చౌకగా మరియు సులభంగా లభించే ఆహారాలలో ఒకటి. అల్పాహారం కోసం, గుడ్లను ఆమ్లెట్ రూపంలో తినవచ్చు, కానీ ఇతర రుచికరమైన పద్ధతుల ద్వారా కూడా తినవచ్చు.గుడ్డు తినడం వల్ల కొలెస్ట్రాల్ పెరుగుతుందనే భ్రమ?ుడ్డు తినడం క్లీవ్‌ల్యాండ్ క్లినిక్ అందించిన డేటా ప్రకారం క్లీవ్‌ల్యాండ్ క్లినిక్ అందించిన డేటా ప్రకారం, ఏదైనా ఆహార నియంత్రణ ఆరోగ్యకరమైనది, మితిమీరి తింటే అది విషంగానే మారుతుంది. గుడ్డు విషయంలో కూడా అంతే, రోజుకు రెండు గుడ్లు అల్పాహారంలో తినడం ఆరోగ్యకరం. కానీ దీని కంటే ఎక్కువ తినకూడదన్న విషయం గుర్తుంచుకోండి.

ఒక వేళ మీకు అధిక కొలెస్ట్రాల్ స్థాయిలు ఉంటేఒక వేళ మీకు అధిక కొలెస్ట్రాల్ స్థాయిలు ఉంటేఒక వేళ మీకు అధిక కొలెస్ట్రాల్ స్థాయిలు ఉంటే, వెంటనే మీ వైద్యుడిని సంప్రదించి, మీ అల్పాహారంలో సరైన మార్పు చేయండి.






# జనవరిలో నయనతారను ప్రీ రిలీజ్ లో చూడొచ్చా?

లేడీ సూపర్ స్టార్ నయనతార సినిమా ప్రచార కార్యక్రమాలకు కెరీర్ ఆరంభంలోనే హాజరయ్యేది. టీజర్, ట్రైలర్ , ఆడియో వేడుకల్లో టీమ్ అందరితో పాటు పాల్గొనేది. కానీ అమ్మడు స్టార్ అయిన తర్వాత ప్రచార కార్యక్రమాలు ఫుల్ స్టాప్ పెట్టేసింది. ప్రచారానికి అదనంగా చెల్లిస్తామన్నా? నో అనేసిది. కాలక్రమంలో ప్రచారం అనే పదమే తన డిక్షనరీలో లేకుండా చేసింది. అప్పటి నుంచి ఏ సినిమాకు కమిట్ అయినా? అగ్రిమెంట్ లో ముందే ఎలాంటి ప్రచారం పనులతో తనకు సంబంధం లేదని ఒప్పందం చేసుకోవడం మొదలు పెట్టింది.సూపర్ స్టార్ సినిమాకు బాయ్‌కాట్ తిప్పలు..! అప్పటి నుంచి నిర్మాతలు కూడా ఆమెని అడగడం మానేసారు. తాను ఇచ్చిన కాల్షీట్ల ప్రకారం షూటింగ్ చేసుకోవడం..చెల్లించాల్సిన పైకం చెల్లించి పంపించడం జరుగుతుంది.



నయనతార సొంతంగా బ్యానర్ స్థాపించినా? అందులో సినిమాలు కూడా చాలా కాలం పాటు తాను ప్రమోట్ చేయలేదు. కానీ కాలక్రమంలో కొంత మార్పు తీసుకొచ్చింది. తన సినిమాల్ని ప్రమోట్ చేసుకోవడం మొదలు పెట్టింది. ఇటీవలే మెగాస్టార్ చిరంజీవి 157వ సినిమా కోసం ఓ ప్రమోషనల్ వీడియో చేసింది. ఇదే సాక్ష్యం సినిమా ప్రారంభో త్సవానికి ముందే ఇది జరిగింది. ఈ విషయంలో దర్శకుడు అనీల్ రావిపూడి ప్రోత్బలం ఎంతో ఉంది. చాకచక్యంగా ఆమెని ఒప్పించడం..ఆమెలో వచ్చిన మార్పుతోనే ఇది సాధ్యమైంది. ఈ నేపథ్యంలో నయనతార ఇకపై సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్లకు కూడా హాజరవుతుందా? అన్న డౌట్ రెయిజ్ అవుతుంది. ప్రచారం విషయంలో అమ్మడు తీరు మారడంతోనే 157వ సినిమా ప్రీ రిలీజ్ నయన్ హాజరయ్యే అవకాశం ఉందనిపిస్తుంది. ఈ సినిమా ఈవెంట్ ఎలాగూ వచ్చే ఏడాది జనవరి తొలి వారంలో జరుగుతుంది. సంక్రాంతి రిలీజ్ కాబట్టి ప్రణాళిక ఇలాగే ఉంటుంది. మరి నయన్ అంతవరకూ వెయిట్ చేస్తుందా? మధ్యలో కొన్ని సినిమా రిలీజ్ లున్నాయి కాబట్టి వాటితోనే మొదలు పెడుతుందా? లేక 157 ప్రమోషనల్ వీడియోతోనే సరిపెడుతుందా? అన్నది చూడాలి.

# 'సలార్' మళ్లీ నెం.1... ఇదే సాక్ష్యం

ప్రభాస్ హీరోగా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో రూపొందిన 'సలార్' సినిమా 2023 డిసెంబర్‌లో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. కేజీఎఫ్ సినిమా సూపర్ హిట్ నేపథ్యంలో సలార్ సినిమాపై మొదటి నుంచి అంచనాలు భారీగా పెరిగాయి. అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా సలార్ సినిమాను భారీ యాక్షన్ సన్నివేశాలతో ప్రశాంత్ నీల్ రూపొందించాడు. ప్రభాస్ ఫ్యాన్స్ మాత్రమే కాకుండా అన్ని భాషల్లోనూ యాక్షన్ సినిమాలను ఇష్టపడే వారు ఈ సినిమాను తెగ ఆధరించారు. దాంతో థియేట్రికల్ రిలీజ్ అయ్యి దాదాపుగా వెయ్యి కోట్ల వసూళ్లు రాబట్టగా, ఓటీటీ స్ట్రీమింగ్‌లో ఎన్నో రికార్డ్‌లను ఈ సినిమా దక్కించుకుని అరుదైన సినిమాగా నిలిచింది. ంశ్రీబనీ ఖీవజీట - జనవరిలో నయనతారను ప్రీ రిలీజ్ లో చూడొచ్చా? సాధారణంగా అన్ని సినిమాలు ఒకటి లేదా రెండు ఓటీటీల్లో మాత్రమే స్ట్రీమింగ్ అవుతూ ఉంటాయి. కానీ ఈ సినిమా ఏకంగా ఏడు ఓటీటీ ప్లాట్ ఫామ్స్‌లో స్ట్రీమింగ్ అయింది. థియేట్రికల్ రిలీజ్ అయిన నెల రోజుల తర్వాత ఓటీటీ స్ట్రీమింగ్ మొదలు పెట్టిన సలార్ అన్ని భాషల్లోనూ విశేష ఆదరణ సొంతం చేసుకుంది. ఈ మధ్య కాలంలో ఓటీటీ ప్లాట్ ఫామ్స్ ఎక్కువగా ఆన్‌డ్రాయిడ్ టీవీల్లో వాడుతూ ఉన్నారు. మొబైల్‌లో ఓటీటీలను వినియోగించడం కాస్త తక్కువే అని చెప్పాలి. అయితే సలార్ సినిమా మొబైల్ స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్‌లలో అత్యధికంగా చూడబడిన సినిమాగా నిలిచింది అంటూ నిల్సన్ అనే సంస్థ సోషల్ మీడియా ద్వారా ప్రకటించింది.అమెజాన్ ప్రైమ్ వీడియో, జియో హాట్ స్టార్, సోనీ లివ్, జీ5, ఎంఎక్స్ ప్లేయర్ ఇలా పలు భాషల్లో వివిధ భాషల్లో సలార్ అందుబాటులో ఉంది. లక్ష కంటే ఎక్కువ జనాభా ఉన్న పట్టణాల్లో 18 నుంచి 45 సంవత్సరాల మధ్య వయస్కులు మొబైల్ ద్వారా సలార్ సినిమాను చూసినట్లుగా నిల్సన్ సర్వేలో వెల్లడి అయింది. మొబైల్ ఓటీటీ ప్లాట్‌ఫామ్స్ ల్లో ఎక్కువగా వెబ్ సిరీస్‌లను చూస్తూ ఉంటారని, ఆ తర్వాత ఇంగ్లీష్ వెబ్ సిరీస్‌లను చూస్తూ ఉంటారు.



కానీ మార్చి 2025 లెక్కల ప్రకారం సలార్ సినిమాను మొబైల్ స్క్రీన్ పై అత్యధికులు చూశారని వెల్లడి అయింది. ప్రభాస్ అభిమానులు ఈ విషయాన్ని సోషల్ మీడియా ద్వారా ప్రముఖంగా షేర్ చేస్తూ సందడి చేస్తున్నారు. థియేటర్స్ బంద్ చిన్న విషయం కాదు.. ఎవరో మిస్ గైడ్ చేసి..: రాజేంద్ర ప్రసాద్ సలార్ సినిమా పార్ట్ 1 లో మిగిలి ఉన్న ప్రశ్నలకు పార్ట్ 2 లో సమాధానం చెప్పాల్సి ఉంది. ఎన్నో ప్రశ్నలకు ప్రశాంత్ నీల్ సలార్ 2 లో సమాధానం ఇస్తాడని అభిమానులు, సినీ ప్రేమికులు, ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. కానీ ప్రశాంత్ నీల్ ప్రస్తుతం ఎన్టీఆర్ సినిమాతో బిజీగా ఉన్నాడు. దాంతో ప్రభాస్, ప్రశాంత్ నీల్ కాంబో 'సలార్ 2' ఎప్పుడు మళ్లీ సెట్స్ పైకి వెళ్తుందా అని అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మెజార్టీ పార్ట్ షూటింగ్ పూర్తి చేసి ఉంటాడని కొందరు అంటూ ఉంటే, సలార్ 2 సినిమా షూటింగ్ ఇంకా ప్రారంభం కాలేదని కొందరు అంటున్నారు. మొత్తానికి సలార్ విడుదలై దాదాపు రెండేళ్లు కావస్తున్నా వార్తల్లో నిలుస్తూనే ఉంది.

# వీరమల్లులో ఆ డైరెక్టర్ క్యామియో!

జాతి రత్నాలు ఫేమ్ అనుదీప్ కెవి గురించి కొత్తగా పరిచయం చేయనక్కర్లేదు. పిట్టగోడ సినిమాతో డైరెక్టర్ గా మారిన అనుదీప్, జాతిరత్నాలు సినిమాతో మంచి సక్సెస్ అందుకున్నాడు. జాతిరత్నాలు సినిమాతో ఓవర్ నైట్ స్టార్ అయిపోయిన అనుదీప్ ఆ తర్వాతి సినిమాను ఏకంగా కోలీవుడ్ స్టార్ శివ కార్తికేయన్ హీరోగా తీశాడు. కానీ ఆ సినిమా అనుకున్న ఫలితాన్ని అందుకోలేకపోయింది. దీంతో డైరెక్టర్ గా కాస్త సైలెంట్ అయిన అనుదీప్ యాక్టర్ గా మారి మ్యాడ్ సినిమాలో నటించాడు. ఆ సినిమాలో తన పాత్రకు మంచి క్రేజ్ రావడంతో ఆ తర్వాత వచ్చిన మ్యాడ్ స్క్వేర్ లో కూడా అనుదీప్ తో క్యామియో చేయించారు. ఈ రెండు సినిమాల్లో తన నటనతో ఆడియన్స్ ను అలరించిన అనుదీప్ దాని కంటే ముందు వచ్చిన జాతిరత్నాలు, ప్రిన్స్ సినిమాల్లో కూడా నటించాడు. కానీ మ్యాడ్ ఫ్రాంచైజ్ సినిమాలతోనే అనుదీప్ కు యాక్టర్ గా మంచి డిమాండ్ ఏర్పడింది. అయితే ఇప్పుడు అనుదీప్ మరో ప్రిస్టీజియస్ ప్రాజెక్టులో నటిస్తున్నాడు. అదే పవన్ కళ్యాణ్ హీరోగా వస్తున్న హరిహర వీరమల్లు. క్రిష్ జాగర్లమూడి, జ్యోతికృష్ణ దర్శకత్వం వహించిన వీరమల్లు సినిమాలో డైరెక్టర్ అనుదీప్ ఓ క్యామియో చేసినట్టు తెలుస్తోంది. వీరమల్లు ప్రమోషన్స్ లో భాగంగా చిత్ర యూనిట్ రీసెంట్ గా రిలీజ్ చేసిన తార తార సాంగ్ లో కొన్ని క్యామియోలు కనిపించగా అందులో అనుదీప్ కెవి కూడా ఉన్నాడు. అనుదీప్ కూడా ఈ సినిమాలో నటిస్తున్నాడని తెలియడంతో ఈ ప్రాజెక్టుపై క్రేజ్ ఇంకాస్త ఎక్కువైంది. నిధి అగర్వాల్ హీరోయిన్ గా నటించిన ఈ సినిమా జూన్ 13న ప్రేక్షకుల ముందుకు రానుంది. రెండేళ్ల తర్వాత పవన్ నుంచి సినిమా వస్తుండటంతో ఈ మూవీ కోసం ఫ్యాన్స్ ఎంతగానో వెయిట్ చేస్తున్నారు.








# 'మిరాయ్' టీజర్.. గూస్ బంప్స్ పక్కా..

హనుమాన్ మూవీతో టాలీవుడ్ యంగ్ హీరో తేజ సజ్జా ఎలాంటి గుర్తింపు సంపాదించుకున్నారో అందరికీ తెలిసిందే. ఇప్పుడు మిరాయ్ తో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. సూపర్ యోధగా సినిమాలో కనిపించనున్నారు. అయితే అనౌన్స్మెంట్ నుంచే మూవీపై ఆడియన్స్ లో భారీ అంచనాలు నెలకొన్నాయి. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహిస్తున్న మిరాయ్ మూవీలో రితికా నాయక్ హీరోయిన్ గా నటిస్తున్నారు. మంచు మనోజ్ కీలక పాత్ర పోషిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టీజీ విశ్వప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మిస్తున్నారు. సెప్టెంబర్ 5వ తేదీన విడుదల కానున్న మిరాయ్ మూవీపై ఇప్పటికే ఆడియన్స్ మంచి హోప్స్ పెట్టుకున్నారు. ఇప్పటికే సినిమా నుంచి విడుదలైన పోస్టర్లు, స్పెషల్ గ్లింప్స్ లు సూపర్ రెస్పాన్స్ అందుకున్నాయి. తాజాగా మోస్ట్ అవైటెడ్ టీజర్ ను మేకర్స్ రిలీజ్ చేశారు. జరబోయేది మారణహోమం.. శిథిలం కాబోతుంది అశోకుడి ఆశయం.. కలియుగంలో పుట్టిన ఏ శక్తి దీన్ని ఆపలేదు అంటూ జయరాం డైలాగ్ తో టీజర్ గ్రాండ్ గా మొదలైంది. ఆ తర్వాత మంచు మనోజ్ ఎంట్రీ ఇచ్చారు. ఇట్స్ మై టర్న్ అంటూ ఆసక్తి రేపారు. శ్రియ కీలక పాత్రలో కనిపించారు. ఇంతలో యోధగా తేజ.. తొమ్మిది పుస్తకాలు.. 100 ప్రశ్నలు.. ఒక స్టిక్.. బిగ్ అడ్వెంచర్ అంటూ టీజర్ ను మరో రేంజ్ లోకి తీసుకెళ్లారు. ఓవరాల్ గా టీజర్.. గూస్ బంప్స్ తెప్పిస్తుందని చెప్పడంలో డౌట్ అక్కర్లేదు. ఏదేమైనా మిరాయ్ టీజర్ మాత్రం ఊహించని రతిలో ఉంది. మంచు మనోజ్, తేజ సజ్జా నటన అదిరిపోయింది. గౌర హరి అందించిన బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ అయితే వేరే లెవెల్. టీజర్ లోని విజువల్స్ అయితే హాలీవుడ్ మూవీని తలపించినట్లు ఉన్నాయి. చివర్లో రాముని రాకపై చూపించిన విజువల్ ఊహించని రీతిలో ఉందనే చెప్పాలి. ముఖ్యంగా నిర్మాతల రిచ్ వాల్యూస్ క్లియర్ గా కనిపిస్తున్నాయి. అద్భుతంగా ఉన్నాయి. మంచు మనోజ్, తేజ సజ్జా యాక్షన్ సీన్స్ లో ఎక్కడా అస్సలు కాంప్రమైజ్ అయినట్లు లేదు.




Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**